ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 21 పేజీలు : 8+8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ బుధవారం 3 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 21 PAGES : 8+8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : HYDERABAD WED 3 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

## బంగాళాఖాతంలో భూకంపం



- రిక్టర్ స్కేలుపై 4.2గా నమోదైన తీవ్రత
- ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని వెల్లడి
- గత నెలలో హిందూ మహాసముద్రంలోనూ భూప్రకంపనలు

**హైదరాబాద్ పెన్ పవర్:**బంగాళాఖాతంలో ఉదయం భూమి స్వల్పంగా కంపించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.2గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ (ఎన్‌సీఎస్) వెల్లడించింది. ఉదయం సుమారు 7:26 గంటల సమయంలో, సముద్ర గర్భంలో 35 కిలోమీటర్ల లోతున ఈ భూకంపం సంభవించినట్లు అధికారులు గుర్తించారు. ఈ భూప్రకంపనల కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని ఎన్‌సీఎస్ తన ఎక్స్

వివరాలు 2లో..





## సర్పంచ్‌లు మంచోళ్లు ఉంటేనే గ్రామాలు అభివృద్ధి

**కాంగ్రెస్ కంచుకోట ఖమ్మం.. జిల్లాను చూస్తే నా గుండె చల్లబడుతుంది.. శ్రీరాముడిసాక్షిగా జిల్లాను అభివృద్ధి చేస్తా**

**భద్రాద్రి కొత్తగూడెం పెన్ పవర్:** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కు కంచుకోట అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బహిరంగ సభలో మాట్లాడిన రేవంత్.. ఉమ్మడి ఖమ్మం జిల్లా మొత్తం కాంగ్రెస్ కు అండగా నిలబడిందన్నారు. 1969లో తెలంగాణ ఉద్యమానికి పునాదులు పడ్డవే పాల్వంచలోనేనని చెప్పారు. 60 ఏండ్లు ఉద్యమం నడవడానికి కారణం ఈ పాల్వంచనే అని చెప్పారు రేవంత్. 60 ఏండ్ల కలను నెరవేర్చిన మన్మోహన్ పేరును ఎర్త్ సైన్స్ వర్శిటీకి పెట్టామని చెప్పారు. సర్కార్ ఏ సంక్షేమ పథకం మొదలు పెట్టినా ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభించామని చెప్పారు. ఖమ్మం జిల్లాను చూసినప్పుడల్లా తన గుండె సల్లబడుతుందన్న రేవంత్.. శ్రీరాముడిసాక్షిగా

వివరాలు 2లో..

## పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పకపోతే సినిమాలు ఆడనివ్వం



- కోనసీమ దిష్టి వ్యాఖ్యలపై పవన్ కల్యాణ్‌కు తెలంగాణ మంత్రి వార్నింగ్
- బేషరతుగా క్షమాపణ చెప్పాలని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి డిమాండ్
- పవన్‌కు రాజకీయ అనుభవం లేదంటూ కోమటిరెడ్డి వ్యాఖ్యలు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన "కోనసీమ దిష్టి" వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై తెలంగాణ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. తాజాగా తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి... పవన్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పవన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేకపోతే తెలంగాణలో ఆయన సినిమాలను ఆడనివ్వబోమని హెచ్చరించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి

వివరాలు 2లో..

## ఇండిగోకు జీఎస్టీ షాక్.. రూ. 117 కోట్ల భారీ జరిమానా



- ఇండిగో మాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్‌కు భారీ జరిమానా
- రూ. 117.52 కోట్లు చెల్లించాలని జీఎస్టీ శాఖ ఆదేశం
- ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ నిబంధనల ఉల్లంఘన ఆరోపణలు
- ఈ ఆదేశాలను కోర్టులో సవాలు చేస్తామన్న కంపెనీ

వివరాలు 2లో..

## తెలంగాణలో రోజుకు రూ.4 కోట్ల సైబర్ ఫ్రాడ్.. అత్యాశతోనే చాలామందికి నష్టం



**హైదరాబాద్ పెన్ పవర్:**భారతదేశంలో 30 శాతం సైబర్ నేరాలు పెరి గితే తెలంగాణలో తగ్గాయని డీజీపీ శివధర్ రెడ్డి తెలి పారు. సమాజంలో ప్రమాదకరంగా ఉన్న నేరం సైబర్ క్రైమ్ అని చెప్పారు. 10 ,12 ఏళ్ల కిందట కూడా బందిపోట్లు, డెకాయిటి , దొంగతనాలు పెద్ద నేరాలుగా ఉండేవని.. గత ఆరేళ్లుగా సైబర్ క్రైమ్ పెద్ద పీడగా మారిందన్నారు. ఒక్క సెల్ ఫోన్ తో ఇంట్లో కూర్చొని డబ్బు కాజేస్తున్నారని చెప్పారు. క్షణాల్లో డబ్బు మొత్తం మాయం చేస్తున్నారని

వివరాలు 2లో..

## ఇమ్రాన్ ఖాన్ బతికే ఉన్నారు..! నెల రోజుల ఉత్కంఠకు తెర

- ఇమ్రాన్ ఖాన్ మృతి చెందారన్న వదంతులకు తెర
- రావల్పిండి జైల్లో సోదరి ఉజ్మా ఖాన్‌తో ఇమ్రాన్ భేటీకి అనుమతి
- 25 రోజులుగా కనిపించకపోవడంతో పెరిగిన అనుమానాలు
- ఆయన జనాదరణకు భయపడే ప్రభుత్వం ఒంటరిని చేసిందని పార్టీ ఆరోపణ

**హైదరాబాద్ పెన్ పవర్:**పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యం, ఉనికిపై నెలకొన్న తీవ్ర ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఇమ్రాన్‌తో రావల్పిండిలోని అదియాలా జైల్లో భేటీ అయ్యేందుకు ఆయన సోదరి డాక్టర్ ఉజ్మా ఖాన్‌తో అనుమతి లభించింది. దీంతో ఆయన జైల్లోనే మరణిం చారంటూ గత కొన్ని రోజులుగా సాగుతున్న ప్రచారానికి ఫుల్‌స్టాప్ పడింది. గత 25 రోజులుగా ఇమ్రాన్ ఖాన్

వివరాలు 2లో..



## మేమిద్దరం అన్నదమ్ముల్లాంటి వాళ్లం

- డీకే శివకుమార్ ఇంట్లో సీఎం సిద్ధరామయ్య అల్పాహార విందు భేటీ
- తామిద్దరం కలిసే ఉన్నామని స్పష్టం చేసిన ఇరువురు నేతలు
- సీఎం మార్పుపై అధిష్ఠానం, రాహుల్ గాంధీదే తుది నిర్ణయమని వెల్లడి
- అసెంబ్లీ సమావేశాలు, బీజేపీ వ్యూహాలపై చర్చించినట్లు ప్రకటన



**హైదరాబాద్ పెన్ పవర్:**కర్ణాటక రాజకీయాల్లో ఆసక్తి రేపిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అల్పాహార విందు భేటీ ఉదయం ముగిసింది. బెంగళూరులోని

వివరాలు 2లో..

## పవన్ కల్యాణ్ తలతిక్క మాటలు మానుకోవాలి

- కోనసీమ పచ్చదనాన్ని చూసే ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ వచ్చిందేమోనన్న పవన్
- పవన్ వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నాయని ఆగ్రహం
- వ్యాఖ్యలు వెనక్కి తీసుకోకపోతే తెలంగాణలో ఇబ్బందులు తప్పవని హెచ్చరిక

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి తీవ్రంగా స్పందించారు. రెండు రాష్ట్రాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్న 'తలతిక్క మాటలు' వెంటనే మానుకోవాలని, లేకపోతే తెలంగాణలో భవిష్యత్తులో

వివరాలు 2లో..



## హిందూ దేవుళ్లపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు... విరుచుకుపడిన చికోటి ప్రవీణ్



- పెళ్లి చేసుకోని వారికి, మందు తాగే వారికి కూడా హిందుత్వంలో దేవుడు ఉన్నాడన్న రేవంత్
- సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని బీజేపీ నేత చికోటి ప్రవీణ్ ఆగ్రహం
- రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలని డిమాండ్

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవతలపై చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేత చికోటి ప్రవీణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, హిందూమతంలో కోట్లాది మంది దేవతలు ఉన్నారని,

వివరాలు 2లో..

## రాజ్ భవన్ కాదు.. ఇక నుంచి లోక్ భవన్




**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలోని రాజ్ భవన్ పేరు మారింది. రాజ్ భవన్ ను లోక్ భవన్ గా పేరు మార్చారు. అన్ని రాష్ట్రాల్లో రాజ్ భవన్ లను లోక్ భవన్ లుగా మార్చాలని కేంద్రం ఉత్తర్వులు జారీ చేయడంతో పేరును మార్చారు. ప్రధాన మంత్రి కార్యాలయం భవనం పేరును కేంద్రం ప్రభుత్వం మార్చింది. దశాబ్ధాలుగా సౌత్ బ్లాక్ లో కొనసాగుతున్న ప్రధాన మంత్రి కార్యాలయాన్ని ఆధునీకరించి

వివరాలు 2లో..

## గ్లోబల్ సదస్సు... మోదీని ఆహ్వానించనున్న రేవంత్ రెడ్డి

### చంద్రబాబుకు కోమటిరెడ్డి ఆహ్వానం



- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సుకు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆహ్వానం
- ఆహ్వానించే బాధ్యతలు మంత్రులకు అప్పగింత
- ఢిల్లీ ముఖ్యమంత్రిని ఆహ్వానించనున్న ఎంపీల బృందం

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఆహ్వానించనున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించే బాధ్యతను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అప్పగించారు. సదస్సుకు ప్రధానమంత్రి సహా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించాలని ముఖ్యమంత్రి

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఏపీ పాలిటిక్స్‌లో ఫేడ్ లీడర్స్: ఫ్యూచర్ లేనట్టేనా ..!

గత ఎన్నికల తర్వాత.. పలువురు పార్టీలు మారారు. అయితే.. కొందరు మాత్రమే నామినేటెడ్ పదవులు దక్కించుకున్నారు. చాలా మంది మౌనంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో అసలు వారి ఫ్యూచర్ ఏంటి? భవిష్యత్తులో ఏమైనా పుంజుకుంటారా? అనేది ప్రశ్న. అయితే.. ఇప్పుడున్న పరిస్థితిలో ఆ అవకాశం వారికి దక్కడం లేదు. క్షేత్రస్థాయిలో వారు బయటకు రావడం లేదు. వచ్చినా.. గెలిచిన వారు వారిని పట్టించుకో వడం లేదు. దీంతో జంపింగుల ఫ్యూచర్ ప్రశ్నగా మారింది. వాస్తవానికి జంప్ అయిన నాయకుల్లో చాలా మంది బలమైన నేతలు ఉన్నారు. మోపిదేవి వెంకటరమణ, బాలినేని శ్రీనివాసరెడ్డి, జయమంగళ వెంకటరమణ, బల్లి కల్యాణ్ చక్రవర్తి సహా అనేక మంది నేతలకు గతంలో ప్రజల్లో మంచి ఇమేజ్ ఉంది. అయితే.. పార్టీ మారిన తర్వాత.. వారి హవా పెద్దగా కనిపించడం లేదు. ఒకప్పుడు అధికారంతో సంబంధం లేకపోయినా.. ప్రజల మధ్యకు వచ్చిన వారు ఇటీవల కాలంలో ప్రజల మధ్యకు కూడా రాలేక పోతున్నారు. కారణాలు ఏవైనా ప్రజలను కూడా కలుసుకోలేక పోతున్నారన్నది వాస్తవం. కానీ, వారు మాత్రం తాము ఎప్పుడు ప్రజల మధ్యకు వచ్చినా.. తమ హవా పెరుగుతుందని అంటున్నారు. "ఇప్పుడు రాకపోయినా.. త్వరలోనే ప్రజల మధ్యకు వస్తారు. ప్రజలంతా మా నాయకుడి వెంటే ఉన్నారు." అని బాలినేనికి చెందిన ప్రధాన అనుచరుడు ఒకరు.. ఇటీవల వ్యాఖ్యానించారు. ఇది నిజమే కావొచ్చు. కానీ, ఆ రేంజ్‌లో ప్రజల మనోభావాలు ఉన్నాయా? అనేది ప్రశ్న. ప్రజల మధ్య నిత్యం ఉంటున్న నాయకులను పరిశీలిస్తే.. పాత తరం నేతలు ఎవరూ కనిపించడం లేదు. పైగా.. ఎవరికి వారు.. మౌనంగా ఉంటున్నారు. ఎక్కడా అలికిడి కూడా కనిపించడం లేదు. దీంతో ఫేడ్ అయిపోయారా? అనేది కూడా అనుమానంగానే ఉంది. కానీ.. ప్రజల నాడిని పట్టుకోవడం ఎవరి తరమూ కాదు. ఎప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో .. ఎన్నికల సమయంలో ఎలాంటి ఆలోచన చేస్తారన్నది చూడాలి. ఇప్పటికైతే.. జంపింగుల విషయంలో ప్రజల మధ్యేకాదు.. పార్టీల్లోనూ పెద్దగా చర్చ లేదన్నది వాస్తవం.

# బంగాళాఖాతంలో భూకంపం

- మొదటి పేజీ తరువాయి

ఖాతా ద్వారా తెలిపింది. దీంతో తీరప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

ఇదిలా ఉండగా, గత నవంబర్ 21న హిందూ మహాసముద్రం ప్రాంతంలో కూడా ఇదే తరహాలో భూకంపం సంభవించింది. ఆ సమయంలో భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.3గా, 10 కిలోమీటర్ల లోతున నమోదైందని ఎన్‌సీఎస్ తన నివేదికలో పేర్కొంది.

## పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పకపోతే

# సినిమాలు ఆడనివ్వం

- మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ.. "పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు నన్ను తీవ్రంగా బాధించాయి. తెలంగాణ ప్రజల దిష్టి వల్ల కాదు, గత ఆంధ్ర పాలకుల వల్లే ఇక్కడి ప్రజలు ఫ్లోరైడ్ నీళ్లు తాగారు. ఈ విషయం తెలుసుకోకుండా మాట్లాడటం సరికాదు. ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలి. లేదంటే, సినిమాటోగ్రఫీ మంత్రిగా చెబుతున్నా.. తెలంగాణలోని ఒక్క థియేటర్‌లో కూడా ఆయన సినిమా విడుదల కాదు" అని స్పష్టం చేశారు.

అనంతరం పవన్ సోదరుడు చిరంజీవిని ప్రస్తావిస్తూ.. "చిరంజీవి ఒక సూపర్ స్టార్, ఆయన చాలా మంచి వ్యక్తి. కానీ, పవన్ కల్యాణ్‌కు రాజకీయ అనుభవం లేనట్లుంది. అందుకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు" అని కోమటిరెడ్డి అభిప్రాయపడ్డారు. పవన్ వ్యాఖ్యలపై తెలంగాణలో వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో ఈ వివాదం మరింత ముదిరేలా కనిపిస్తోంది.

**అసలు పవన్ ఏమన్నారంటే?**

ఇటీవల పవన్ గోదావరి జిల్లాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గోదావరి జిల్లాల పచ్చదనం వల్లే ఆంధ్రప్రదేశ్ విడిపోయిందని అన్నారు. తెలంగాణ నేతల దిష్టి తగలడం వల్లే గోదావరి జిల్లాల్లో కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు.

## సర్పంచ్‌లు మంచోళ్లు ఉంటేనే

# గ్రామాలు అభివృద్ధి

- మొదటి పేజీ తరువాయి

జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. సంక్షోభం నుంచి సంక్షేమం వైపు మన్మోహన్ పాలన సాగిందన్నారు సీఎం రేవంత్. ఆయన ప్రధానిగా ఉన్నపుడు తెలంగాణ సాధన సాధ్యమైందని.. అందుకే ఎర్త్ సైన్స్ ఏకైక వర్సిటీకి మన్మోహన్ పేరుపెట్టామని తెలిపారు. కొత్తగూడెం థర్మల్ పవర్ ప్లాంట్ కోసం వేలాది ఎకరాలు భూమి ఇచ్చారని చెప్పారు. దేశంలో వ్యవసాయం అభివృద్ధికి కారణం కాంగ్రెస్ అన్నారు రేవంత్. నాగార్జున సాగర్, శ్రీశైలం, ఎస్సారెస్పీ ప్రాజెక్టులు నెహ్రూ కట్టినవేనని తెలిపారు. ఈ పదేళ్లలో ఖమ్మం జిల్లాలోని ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. కృష్ణా, గోదావరి జలాలతో ఖమ్మం జిల్లా తడవాలన్నారు.

ఎడ్యుకేషన్ కు సంబంధించి ప్రతీ అవకాశాన్ని జిల్లాకు ఇస్తున్నామన్నారు రేవంత్. పదేండ్లు పాలించినోళ్లు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత తనదన్నారు. ముఖ్యమైన శాఖలన్నీ జిల్లాకు చెందిన నాయకుల దగ్గరే ఉన్నయని.. భట్టి, తుమ్మల, పొంగులేటి తలుచుకుంటే జిల్లాకు రానిదంటూ ఏదీ లేదన్నారు. సర్కార్ ఏ సంక్షేమ పథకం మొదలు పెట్టినా.. ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభించామని.. సన్నబియ్యం, రేషన్ పంపిణీ ఈ జిల్లా నుంచే ప్రారంభించామన్నారు. మీ ఓటే ఆయుధంగా మారి ప్రజాపాలన అందిస్తుందన్నారు రేవంత్. మంచోడినే సర్పంచ్ గా ఎన్నుకోవాలని.. మందుకో.. డబ్బుకో ఓటేస్తే ఊరు మునుగుతుందని సూచించారు రేవంత్.

## రాజ్ భవన్ కాదు.. ఇక నుంచి లోక్ భవన్

- మొదటి పేజీ తరువాయి

దాని పేరును సేవా తీర్థ్ గా మారుస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే గవర్నర్ల అధికారిక నివాసం రాజ్ భవన్ ను లోక్ భవన్ గా మార్చాలని కేంద్రం సూచించిన సంగతి తెలిసిందే.. ఈ మేరకు పశ్చిమబెంగాల్, తమిళనాడు, గుజరాత్, అస్సాం, కేరళ, త్రిపుర, ఒడిశా రాజ్ భవన్ లను లోక్ భవన్ లుగా మార్చారు. ఇపుడు తెలంగాణ రాజ్ భవన్ పేరు మారింది.

## ఇమ్రాన్ ఖాన్ బతికే ఉన్నారు..! నెల రోజుల ఉత్కంఠకు తెర

- మొదటి పేజీ తరువాయి

బయటి ప్రపంచానికి కనిపించకపోవడంతో ఆయన ఆరోగ్యంపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఆయన జైల్లోనే మరణించి ఉండొచ్చని, ఈ వార్త బయటకు వస్తే తీవ్ర నిరసనలు వెల్లువెత్తుతాయనే భయంతో ప్రభుత్వం ఈ విషయాన్ని దాచిపెడుతోందని సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగింది. ముఖ్యంగా ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన సోషల్ మీడియా ఖాతాల నుంచి ఈ వదంతులు మొదలయ్యాయి. ఇమ్రాన్ ఖాన్ జనాదరణకు పాక్ ప్రభుత్వం భయపడుతోందని, అందుకే ఆయన్ను ఏకాకిని చేసి, దేశం విడిచి వెళ్లేలా ఒత్తిడి తెస్తోందని ఆయన పార్టీకి చెందిన సెనేటర్ ఖుర్రం జీషాన్ ఆరోపించారు. అందుకే ఆయన ఫొటోలు గానీ, వీడియోలు గానీ విడుదల చేయడం లేదని అన్నారు. ఇంతకుముందు ఇమ్రాన్‌ను కలిసేందుకు వెళ్లిన ఆయన సోదరీమణులపై దాడి జరగడంతో అనుమానాలు మరింత బలపడ్డాయి. ఈ నేపథ్యంలో ఇమ్రాన్ ఖాన్‌కు న్యాయం చేయాలని కోరుతూ ఆయన పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్ (పీటీఐ) కార్యకర్తలు ఇస్లామాబాద్ హైకోర్టు వద్ద నిరసనలు చేపట్టారు. ప్రభుత్వం పెద్ద సభలపై నిషేధం విధించినప్పటికీ వారు వెనక్కి తగ్గలేదు. ఈ క్రమంలో పెరిగిన ఒత్తిడితో ప్రభుత్వం దిగివచ్చి, ఆయన సోదరిని కలిసేందుకు అనుమతి ఇచ్చింది. 72 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్.. 2022లో అవిశ్వాస తీర్మానంలో అధికారం కోల్పోయిన తర్వాత నమోదైన అవినీతి కేసుల కింద 2023 ఆగస్టు నుంచి జైల్లో ఉన్నారు. ఈ కేసులన్నీ రాజకీయ ప్రేరేపితమైనవని ఆయన కొట్టిపారేస్తున్నారు.

## తెలంగాణలో రోజుకు రూ.4 కోట్ల సైబర్ ఫ్రాడ్..

# అత్యాశతోనే చాలామందికి నష్టం

- మొదటి పేజీ తరువాయి

తెలిపారు. అత్యాశతోనే చాలా మంది సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుంటున్నారని చెప్పారు. మన అప్రమత్తతే మనల్ని కాపాడుతుందన్నారు డీజీపీ శివధర్ రెడ్డి. తెలంగాణలో బాధితులు రోజుకు రూ. 4 కోట్ల రూపాయలు సైబర్ మోసాల ద్వారా కోల్పోతున్నారని టీజీ సీఎస్ బీ డైరెక్టర్ – శిఖాగోయల్ తెలిపారు. ఇప్పటి వరకు సైబర్ గాళ్ళు కాజేసిన రూ. 350 కోట్ల రూపాయలను బాధితులకు రీఫండ్ చేశామని చెప్పారు. సైబర్ నేరాలు దేశవ్యాప్తంగా పెరిగినప్పటికీ తెలంగాణలో సెప్టెంబర్ వరకు 8 శాతం తగ్గాయన్నారు.

వచ్చే 6 వారల పాటు రాష్ట్రవ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పేరుతో అన్ని పోలీస్ స్టేషన్లలో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తామన్నారు శిఖాగోయల్. ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా సైబర్ నేరాలపై ప్రతి ఒకరికి లైఫ్ లాంగ్ అవగాహన రావాలన్నారు.

## హిందూ దేవుళ్లపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు...

# విరుచుకుపడిన చికోటి ప్రవీణ్

- మొదటి పేజీ తరువాయి

వివాహం కాని వారికి హనుమంతుడు, రెండు పెళ్లిళ్లు చేసుకునే వారికి మరో దేవుడు, మద్యపానం చేసేవారికి ఇంకొక దేవుడు ఉన్నారని, అదేవిధంగా మల్లమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ వంటి దేవతలు కూడా ఉన్నారని పేర్కొన్నారు. కల్లు పోసి, కోడిని బలిచ్చే వారికి ఒక దేవుడు, పప్పన్నం తినేవారికి సైతం ఒక దేవుడు ఉన్నారని, మనకు అన్ని రకాల దేవుళ్లు ఉన్నారని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

ముఖ్యమంత్రి చేసిన ఈ వ్యాఖ్యలపై చికోటి ప్రవీణ్ తీవ్రంగా స్పందించారు. రేవంత్ రెడ్డి హిందూ దేవతలను కించపరిచేలా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రతి ఎన్నికలోనూ హిందువుల ఓట్లు అభ్యర్థించే ఆయన, హిందూ దేవుళ్ళపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడ ఏమిటని ప్రశ్నించారు. వెంటనే రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఈ వ్యాఖ్యలకు హిందువులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## గ్లోబల్ సదస్సు... మోదీని ఆహ్వానించనున్న రేవంత్ రెడ్డి

- మొదటి పేజీ తరువాయి

రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఢిల్లీ వెళుతున్న రేవంత్ రెడ్డి రేపు ఉదయం 11 గంటలకు ప్రధాని మోదీతో భేటీ కానున్నారు. తెలంగాణ రైజింగ్ 2025 సదస్సుకు ఆహ్వానం పలకనున్నారు. అనంతరం పలువురు కేంద్రమంత్రులను కలిసి వారిని కూడా ఆహ్వానించనున్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులను ఆహ్వానించే బాధ్యతలను మంత్రులకు అప్పగించారు. రాష్ట్ర ఎంపీల బృందం ఢిల్లీ ముఖ్యమంత్రి, కేంద్రమంత్రులు, గవర్నర్లను ఆహ్వానించనుంది.

**మంత్రులకు ఆహ్వాన బాధ్యతలు**

కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి (ఆంధ్రప్రదేశ్), ఉత్తమ్ కుమార్ రెడ్డి (జమ్ము కశ్మీర్, గుజరాత్), దామోదర రాజనర్సింహ (పంజాబ్, హర్యానా), శ్రీధర్ బాబు (కర్ణాటక, తమిళనాడు), పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి (ఉత్తరప్రదేశ్), పొన్నం ప్రభాకర్ (రాజస్థాన్), కొండా సురేఖ (ఛత్తీస్‌గఢ్), సీతక్క (పశ్చిమ బెంగాల్), తుమ్మల నాగేశ్వరరావు (మధ్యప్రదేశ్), జూపల్లి కృష్ణారావు (అసోం), జి. వివేక్ (బీహార్), శ్రీహరి (ఒడిశా), అడ్లూరి లక్ష్మణ్ (హిమాచల్ ప్రదేశ్), అజారుద్దీన్ (మహారాష్ట్ర) ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించనున్నారు.

## మేమిద్దరం అన్నదమ్ముల్లాంటి వాళ్లం

- మొదటి పేజీ తరువాయి

సదాశివనగర్‌లో ఉన్న శివకుమార్ నివాసంలో సుమారు గంటన్నర పాటు జరిగిన ఈ సమావేశం అనంతరం ఇరువురు నేతలు తాము ఐక్యంగా ఉన్నామని, కలిసికట్టుగా పనిచేస్తామని వెల్లడించారు. ముఖ్యమంత్రి మార్పు అంశంపై కాంగ్రెస్ అధిష్ఠానం, రాహుల్ గాంధీ తీసుకునే ఏ నిర్ణయానికైనా కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సీఎం సిద్ధరామయ్య.. "తాను, శివకుమార్ అన్నదమ్ముల్లాంటి వాళ్లం. పార్టీ కోసం ఎప్పుడూ కలిసే పనిచేస్తాం. శివకుమార్ ఎప్పుడు సీఎం అవుతారని కొందరు అడుగుతున్నారు. అధిష్ఠానం ఎప్పుడు నిర్ణయిస్తే అప్పుడే అవుతారు" అని బదులిచ్చారు. ఈ నెల 8 నుంచి జరిగే శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లు తెలిపారు. బీజేపీ అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు సిద్ధమవుతోందని, ఆ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటామని వివరించారు.

సిద్ధరామయ్య కోసం ప్రత్యేకంగా నాటు కోడి వంటకాలు

ఈ అల్పాహార విందు భేటీలో ఆహారం కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సిద్ధరామయ్య కోసం ప్రత్యేకంగా ఇడ్లీ, ఆయన ఇష్టపడే 'నాటు కోడి పులుసు' సిద్ధం చేశారు. తాను మాంసాహారినని, శివకుమార్ శాకాహారి అని సిద్ధరామయ్య సరదాగా వ్యాఖ్యానించారు. "అసలైన నాటు కోడి ఇక్కడ దొరకదని, ఊరి నుంచి మంచి కోడిని తెప్పించమని శివకుమార్‌ను అడిగాను" అని ఆయన చెప్పడం నవ్వులు పూయించింది. శాకాహారి అయిన శివకుమార్ ఇడ్లీ, సాంబార్‌తో సరిపెట్టుకున్నారు. ఈ సమావేశంలో శివకుమార్ సోదరుడు, మాజీ ఎంపీ డీకే సురేశ్, ఎమ్మెల్యే హెచ్.డి. రంగనాథ్ కూడా పాల్గొన్నారు. సిద్ధరామయ్యకు డీకే సోదరులు ఘనస్వాగతం పలికారు. సురేశ్, రంగనాథ్ ముఖ్యమంత్రి పాదాలకు నమస్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ భేటీ ద్వారా తాము ఐక్యంగా ఉన్నామనే బలమైన సందేశాన్ని పార్టీ శ్రేణులకు పంపినట్లయింది.

## ఇండిగోకు జీఎస్టీ షాక్..

# రూ. 117 కోట్ల భారీ జరిమానా

ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో మాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్‌కు జీఎస్టీ విభాగం నుంచి భారీ షాక్ తగిలింది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ నిబంధనలకు సంబంధించి కొచ్చి సెంట్రల్ జీఎస్టీ కమిషనరేట్ రూ. 117.52 కోట్ల జరిమానా విధించింది. ఈ మేరకు మంగళవారం కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు సమాచారం అందించింది. 2018-19, 2021-22 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి కంపెనీ క్లెయిమ్ చేసిన ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను జీఎస్టీ అధికారులు తిరస్కరించారు. ఈ నేపథ్యంలోనే రూ. 1,17,52,86,402 జరిమానాతో పాటు డిమాండ్ ఆర్డర్ జారీ చేసినట్లు ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ తన ఫైలింగ్‌లో పేర్కొంది. అయితే, అధికారుల ఆదేశాలు లోపభూయిష్టంగా ఉన్నాయని, దీనిపై న్యాయపరంగా తమకు గెలిచే అవకాశాలు బలంగా ఉన్నాయని కంపెనీ విశ్వాసం వ్యక్తం చేసింది. పన్ను నిపుణుల సలహాతో ఈ ఆదేశాలను ఉన్నత అధికారిక ఫోరంలో సవాలు చేయనున్నట్లు స్పష్టం చేసింది. ఈ జరిమానా ప్రభావం కంపెనీ ఆర్థిక వ్యవహారాలు, కార్యకలాపాలపై పెద్దగా ఉండబోదని కూడా వివరించింది. ఈ వార్తల నేపథ్యంలో ఇంట్రా-డే ట్రేడింగ్‌లో ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ షేరు ధర రూ. 95 (1.64%) మేర తగ్గింది. మరోవైపు ఇవాళ ఉదయం కువైట్ నుంచి హైదరాబాద్ వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో దాన్ని ముంబైకి మళ్లించిన విషయం తెలిసిందే.

## పవన్ కల్యాణ్ తలతిక్క మాటలు మానుకోవాలి

- మొదటి పేజీ తరువాయి

ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన గట్టిగా హెచ్చరించారు. గత వారం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించిన పవన్ కల్యాణ్, సముద్రపు నీటి వల్ల దెబ్బతిన్న కొబ్బరి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా, "ఇక్కడి పచ్చని కొబ్బరి చెట్లను చూసే ప్రత్యేక రాష్ట్ర (తెలంగాణ) డిమాండ్ వచ్చిందేమో" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలే తాజా వివాదానికి కారణమయ్యాయి.

పవన్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీహరి మండిపడ్డారు. "తెలంగాణ వనరులు వాడుకుని ఈ స్థాయికి ఎదిగావు. రాజకీయ మైలేజ్ కోసం రెండు రాష్ట్రాల మధ్య చిచ్చుపెట్టడం సరికాదు. అన్నదమ్ముల్లా విడిపోయిన మనం కలిసుండాలి" అని శ్రీహరి హితవు పలికారు. పనితనంతో ప్రజల మెప్పు పొందాలని, అనవసర వ్యాఖ్యలతో కాదని సూచించారు. తన వ్యాఖ్యలను పవన్ వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని స్పష్టం చేశారు.

# పాలకొల్లు టీడ్కో గృహ సముదాయాల్లో మహిళ దారుణ హత్య

**స్థలాన్ని పరిశీలించిన పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి**



**పెన్ పవర్, డిశంబరు 2:** పాలకొల్లు రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని టీడ్కో గృహ సముదాయాల్లో జరిగిన మహిళ హత్య కేసు దర్యాప్తు వేగం పెరిగింది. మృతురాలు తాడి రాధ (36) హత్య సంఘటన స్థలాన్ని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్ గారు మంగళవారం మధ్యాహ్నం స్వయంగా సందర్శించారు. కేసు పురోగతిపై?? అధికారులతో సమావేశమై కీలక సూచనలు చేశారు.

సంఘటనా స్థలాన్ని నిశితంగా పరిశీలించిన ఎస్పీ

ఎస్పీ గారు నేరం జరిగిన జ -65 అపార్ట్‌మెంట్, చుట్టుపక్కల ప్రదేశాలు, భవనం అంతస్తులను పూర్తిగా పరిశీలించారు.

ఈ సందర్భంగా దర్యాప్తు అధికారులకు ఆయన సంఘటనా స్థలంలో సేకరించిన వేలిముద్రలు, మృతురాలి గాయాలపై ఫోరెన్సిక్ నివేదిక, అపార్ట్‌మెంట్‌లోని సీసీటీవీ ఫుటేజ్ వంటి కీలక ఆధారాలను అత్యంత జాగ్రత్తగా విశ్లేషించాలని ఆదేశాలు జారీ చేశారు.

భర్తే నిందితుడు -ప్రత్యక్ష సాక్ష్యాల ద్వారా నిర్ధారణ

ప్రాథమిక విచారణలో మృతురాలి రెండవ భర్త తాడి సుధాకర్‌నే ప్రధాన నిందితుడిగా గుర్తించారు. ఏడేళ్లుగా వీరి వివాహజీవితం కొనసాగుతుండగా, సుధాకర్‌కు మద్యపానం వ్యసనం ఉండటం వల్ల తరచూ గృహ హింస జరుగుతుందని మృతురాలి సోదరుడు జమ్ము సాయి పోలీసులకు వెల్లడించారు.

డిసెంబర్ 2 తెల్లవారుజామున 4.30 గంటలకు ఘర్షణ తీవ్రమై, సుధాకర్ రాధను అపార్ట్‌మెంట్ 4వ అంతస్తు నుండి ఉద్దేశపూర్వకంగా తోసివేసినట్లు ఎస్పీ చెప్పారు. ఈ దారుణ ఘటనకు మృతురాలి మొదటి వివాహం ద్వారా కలిగిన కుమార్తెలు భవ్య, వర్షిత ప్రత్యక్ష సాక్షులుగా నిలిచారు. సంఘటన అనంతరం సుధాకర్ పరారైనట్లు విచారణలో బయటపడింది.

నిందితుడి అరెస్టుకు ప్రత్యేక బృందాలు

నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక గాలింపు బృందాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అతని ఆచూకీ కోసం పోలీసులు ముమ్మర గాలింపు చేపట్టగా, త్వరలోనే అరెస్ట్ చేసి న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.

## వాడపల్లి వెంకన్న ఆలయంలో భక్తుల గణనీయం - ఆలయ అభివృద్ధికి భక్తులు విరాళం




**ఆత్రేయపురం పెన్ పవర్ డిశంబర్ 2:**కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రంలోని ప్రసిద్ధ శ్రీ స్వయంభు వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం భక్తుల హాజరు ఘనంగా నమోదైంది. స్వామివారి ఆలయంలో విశిష్ట పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకుల ద్వారా అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి.స్వామివారి వసంత మండపంలో జరిగిన అష్టోత్తరం నిత్య కళ్యాణం పూజలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు పొందారు. భక్తులు ఆలయ అభివృద్ధికి విరాళాలు అందిస్తూ, దేవస్థాన పరిపాలనలో తమ భాగస్వామ్యం తెలుపుకున్నారు.నిడదవోలు మండలం పురుషోత్తపల్లి గ్రామానికి చెందిన సిరాపురపు కాశీ విశ్వనాథ్ చి. శేషగిరి శ్రావణ్ కుమార్ మరియు వారి కుటుంబ సభ్యులు 1,61,123/- రూపాయల విరాళాన్ని అందజేశారు. ఆలయ అర్చకులు వారిని వేదమంత్రోచ్చాలతో ఆశీర్వదించగా, ఆలయ అధికారి స్వామివారి చిత్రపటాన్ని ప్రత్యేకంగా బహుకరించారు.ఈ కార్యక్రమంలో స్వామివారి ఆలయ సన్నిధికి వచ్చిన భక్తులు పూజా ప్రక్రియ, తీర్థప్రసాదం, విరాళాల పంపిణీ సక్రమంగా జరిగినందుకు సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం



**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్2:**లక్ష్మీనారాయణ నగర్‌లోని ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల్లో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని నిర్వహించినట్లు కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు తెలిపారు.1984లో జరిగిన భోపాల్ గ్యాస్ విషాదంలో ప్రాణాలు కోల్పోయిన వేలాది మంది బాధితుల స్మరణార్థంగా దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో డాక్టర్ నాయుడు మొక్కలు నాటారు.తరువాత మాట్లాడిన ఆయన కాలుష్యాన్ని తగ్గించే బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని, దేశంలో లక్షల టన్నుల ప్లాస్టిక్ వినియోగం పెరుగుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. భూమిలో కరగడానికి వందల ఏళ్ల సమయం పట్టే ప్లాస్టిక్‌ను తగ్గించడం సమయానుకూలమని అన్నారు. విద్యార్థులు అందరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా గుడ్డ సంచులు, జనపనార సంచులు ఉపయోగించాలని సూచించారు. పర్యావరణ కాలుష్య ప్రభావాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున ప్రకృతిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డాక్టర్ నాయుడు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, డి. అశ్విని, మేనేజ్మెంట్ స్టడీస్ డీన్ ఎస్. కృష్ణబాబు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## గురుస్వామి కుమారస్వామి సేవలు మరువలేనివి-సింహాద్రి జనార్ధనరావు



**తాళ్ళపూడి, పెన్ పవర్, డిసెంబర్ 2:**
తాళ్ళపూడి గ్రామానికి చెందిన గురుస్వామి యల్లా కుమారస్వామి 73వ జయంతి వేడుకలు అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ గౌరవ అధ్యక్షులు సింహాద్రి జనార్ధనరావు గురుస్వామి యల్లా కుమారస్వామి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింహాద్రి జనార్ధనరావు మాట్లాడుతూ అయ్యప్పస్వామి, షిరిడి సాయిబాబా ఆలయాల అభివృద్ధికి కుమారస్వామి సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దంశెట్టి బాలాజీ, ఆలయాల అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే విడుదల చేయాలి -సీఐటీయూ



**చింతూరు, పెన్ పవర్ డిసెంబర్ 2:**జిల్లాలో పనిచేస్తున్న జిసిసి హమాలీ కార్మికుల వేతనాలు రెండు నెలలుగా పెండింగ్‌లో ఉండటంపై సీఐటీయూ ఆధ్వర్యంలో చింతూరు జిసిసి కార్యాలయం ముందు సోమవారం ఆందోళన జరిగింది. కార్మికుల కుటుంబాలు అతి కష్టాల్లో ఉన్నాయని, వెంటనే బకాయిలను విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పల్లపు వెంకట్, గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ జిసిసి పరిధిలో ఉన్నప్పుడు హమాలీ కార్మికులకు వారానికి ఒకసారి వేతనం అందేది. కానీ సివిల్ సప్లైకి మారిన తరువాత రెండు నెలలుగా వేతనాలు అందక కార్మికులు కష్టాల్లో ఉన్నారు అని తెలిపారు. అధికారులు గత సోమవారం నాటికే చెల్లింపులు చేస్తామని చెప్పి నిలబెట్టుకోలేదని విమర్శించారు. చింతూరు పాయింట్‌లో పనిచేస్తున్న కార్మికులకు సుమారు 5 లక్షల రూపాయల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. వెంటనే వేతనాలు విడుదల చేయాలని, లేకపోతే పోరాటం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఆందోళనలో హమాలీ కార్మికులు అయ్యప్ప స్వామి, రాఘవయ్య, బిస్మారావు, మంగరాజు, రాజయ్య, చంద్రయ్య, చిట్టిబాబు, భద్రయ్య, రామారావు, రాముడు, రాంబాబు, సుబ్బారావు, నాగు, ముత్తయ్య, సీతారామయ్య, నాగార్జున, రమేశు, రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు

**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 02:**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని డిసెంబర్ 03న ఘనంగా నిర్వహించనున్నట్లు విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఏవై. శ్రీనివాస్ తెలిపారు.కాకినాడ జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్‌టీయూ) అల్యూమినియం ఆడిటోరియంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ వేడుకలు జరగనున్నాయి.జిల్లాలో ఉన్న విభిన్న ప్రతిభావంతులు తో పాటు, వారికోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కార్యక్రమానికి హాజరై వేడుకలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కాకినాడ నగరంలో సేవల మెరుగుదలకు కఠిన ఆదేశాలు

**ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ**



**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 2:**కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్రజా సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది కఠినంగా పనిచేయాలని ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాట్లాడిన ఇంచార్జ్ కమిషనర్ నగరంలో ఉన్న అనధికారిక నీటి కనెక్షన్లను డిసెంబర్ 10వ తేదీ లోపు తప్పనిసరిగా రెగ్యులరైజ్ చేసుకోవాలని స్పష్టం చేశారు. గడువు తీరిన తర్వాత కూడా రెగ్యులరైజేషన్ చేయని అనధికారిక కనెక్షన్లకు నీటి సరఫరా నిలిపి వేయాలని సూచించారు. ఈ చర్యల్లో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోనని హెచ్చరించారు.ప్రాపర్టీ ట్యాక్స్, వాటర్ ట్యాక్స్ వసూళ్లను వేగవంతం చేయడానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆయన సూచించారు. ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించి పన్నులు వసూలు చేయాలని, పట్టణంలో ఉన్న ఖాళీ భూములను గుర్తించి సంబంధిత పన్నులను తప్పనిసరిగా వసూలు చేయాలని అధికారులకు ఆదేశించారు.ప్రజల నుండి వచ్చే పిజిఆర్ఎస్ ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని, సమస్యల పరిష్కారంలో తనిఖీ చేసి నివేదికలను ఉన్నతాధి కారులకు పంపాలని కమిషనర్ ఆదేశించారు. ప్రతి వార్డులో స్వచ్ఛత, పచ్చదనం కార్యక్రమాలను చురుకుగా అమలు చేయాలని సూచిస్తూ, పరిశుభ్రతపై నిర్లక్ష్యం చూపిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పురమిత్ర యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలని, ప్రజలిచ్చే ప్రతి ఫిర్యాదును సమయానికి పరిష్కరించేలా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు.సేవల నాణ్యత పెంపు, పన్నుల వసూళ్ల బలోపేతం, ప్రజా సౌకర్యాల మెరుగుదలే తమ ప్రధాన లక్ష్యమని ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పలువురు విభాగాధిపతులు, సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## 10 సంవత్సరాల బాలిక అదృశ్యం పై కేసు నమోదు

**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 2:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలోని పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన మాటలు రాని 10 సంవత్సరాల బాలిక డిసెంబర్ ఒకటవ తేదీ సాయంత్రం నుండి కనిపించడం లేదు. బంధువులు తెలిసినవాళ్లు స్నేహితుల వద్ద కూడా వెతుకుతున్నా జాడ కాన రాలేదు దీంతో బాలిక తల్లిదండ్రులు సీతానగరం పోలీసులను ఆశ్రయించారు. బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీతానగరం ఎస్సై డి. రామ్ కుమార్ కేసు నమోదు చేశారు. దీనిపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. బాలిక ఆచూకీ తెలిసినవారు 9440904832, 9440 904829, నెంబర్లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

## అరటి రైతులు వ్యాపారులతో సమావేశం...




**అంబాజీపేట: పెన్ పవర్, డిశంబరు 2:** అంబాజీపేట మార్కెట్ యార్డుకు అరటికాయలను తీసుకువచ్చే రైతులు వ్యాపారులు తమ వ్యాపార లావాదేవీలను యార్డు లోపల నిర్దేశించిన ప్రాంతంలోనే నిర్వహించుకోవాలని కమిటీ చైర్మన్ చిట్టూరి శ్రీనివాసు కోరారు. స్థానిక కమిటీ చైర్మన్ ఛాంబర్ మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అమలాపురం అంబాజీపేట ప్రధాన రహదారిపై అరటి గెలల వ్యాపారలావాదేవీలు నిర్వహించటంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఉదయమే కళాశాలలు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. అరటి రైతులు వ్యాపారులు ఈ విషయంలో సహకరించాలని కోరారు. నిర్ణయించిన ప్రాంతంలోనే అరటి గెలల లావాదేవీలు జరుపుకోవాలని ఈ సందర్భంగా చైర్మన్ కోరారు.. వైస్ చైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఐ రమేష్, పాలకవర్గ సభ్యులు అరటి రైతులు వ్యాపారులు ఇందులో పాల్గొన్నారు

## ఎస్ జి ఎఫ్ జాతీయ స్థాయి బాస్కెట్బాల్ పోటీలకు అంబాజీపేట విద్యార్థిని



**అంబాజీపేట: పెన్ పవర్, డిసెంబరు 2:**అంబాజీపేట ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి మీసాల మౌనిక (పదవ తరగతి )స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జీ ఎఫ్) బాస్కెట్బాల్ అండర్ 19 జట్టుకు ఎంపికైంది.
విజయవాడలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన బాస్కెట్బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయింది. జనవరిలో రాజస్థాన్ బర్మర్ పట్టణంలో జరిగే బాస్కెట్బాల్ పోటీలలో పాల్గొంటుందని పీడీ కుంపట్ల ఆదిలక్ష్మి, పిఈటీ ఆకుల ఉమా మహేశ్వరరావు, తెలిపారు. ఎంపికైన వారిని మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడలి సాయిరాం, ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు బిఎస్ఎన్ఎల్ మూర్తి, పిఈటి సూర్యకుమారి, ఉపాధ్యాయలు అభినందించారు.

## లిఖిత్ కు ఆకెళ్ళ అభినందన



**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు 2:** లీడ్ ఐఏఎస్ జూనియర్స్ వారు నిర్వహించిన ప్రపంచ స్థాయి మాక్ ఐఏఎస్ పోటీ పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలిచిన నేలపూడి లిఖిత్ కార్తికేయను హైదరాబాదులో ప్రముఖ సివిల్ సర్వీసెస్ ట్రైనర్, వ్యక్తిత్వ వికాస నిపుణులు ఆకెళ్ళ రాఘవేంద్ర అభినందించారు. సరైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని పాఠశాల విద్యార్థి దశ నుండి క్రమశిక్షణతో పట్టుదలతో ఆ దిశగా కృషి చేస్తే ఐఏఎస్ కల సాకారం అవుతుందని ఆయన అన్నారు. ఈ దిశగా అడుగులు వేస్తూ ప్రతిభను కనబరిచిన లిఖిత్ తన లక్ష్యాన్ని చేరుకుంటాడని ఆశాభావం వ్యక్తం చేశారు. తన శిక్షణలో ఇప్పటివరకు దాదాపు 1000 మంది సివిల్ సర్వీసులతో పాటు ఇతర సర్వీసులలో విజేతలుగా నిలిచారన్నారు.

### రావులపాలెం నుంచి కనిపించిన అపూర్వ మేఘ సోయగం



**రావులపాలెం పెన్ పవర్ డిశంబర్ 2:**రావులపాలెం జొన్నాడ బ్రిడ్జ్‌పై నిలబడి యూటీ కోడెకెనాల్ వైపు చూసిన ప్రతి ఒక్కరిని అక్కడి సహజసౌందర్యం మంత్రముగ్ధులను చేస్తోంది. తెల్లవారుజామున చల్లని తేమతో ఏర్పడిన దట్టమైన మబ్బులు కోడెకెనాల్ పర్వతాలను పూర్తిగా ఆవహించాయి. ఈ మబ్బులు కొండలను చుట్టుముట్టిన తీరు చూస్తే మంచుతో కప్పుకున్న కొండ ప్రాంతాలను తలపిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించాయి.తేమ, మేఘాలు, చల్లని గాలికలిసిపోవడంతో కోడెకెనాల్ పర్వతాల రూపమే మారిపోయి మరింత సహజసిద్ధ అందంతో మెరిసిపోయాయి. జొన్నాడ బ్రిడ్జ్ పై ప్రయాణించే వారికి ఈ దృశ్యం నైరుతి మేఘాల నడుమ నిలిచిన మంచు కొండల్లోకి వచ్చిన అనుభూతిని కలిగిస్తోంది.
కాలుష్యంలేని స్వచ్ఛమైన వాతావరణం, తేమతో కూడిన మేఘరాశులు కలిసి ఉదయం పూట చూడటానికి అరుదైన దృశ్యాన్ని అందించాయి. మొన్నటి వరకూ సాధారణంగా కనిపించే పర్వతాలు, ఈరోజు మబ్బుల మబ్బిరిసిన అందాలతో పర్యాటక ప్రదేశాలను తలపించి మనసును పరచుకున్నాయి.ప్రాంత ప్రజలు, ప్రయాణికులు ఈ అరుదైన సోయగాన్ని చూసి ఆనందం వ్యక్తం చేస్తూ, ఇలాంటి దృశ్యాలు తరచూ కనిపిస్తే ఎంత బావుంటుందో అంటున్నారు.

# ఔటర్ రింగు రోడ్డు వరకు సిటీనే...



**హైదరాబాద్, డిసెంబర్ 2, పెన్ పవర్:** హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిని విస్తరించి, ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను విలీనం చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ మేరకు నవంబర్ 25న జీహెచ్ఎంసీ జనరల్ బాడీ సమావేశంలోనూ ఈ అంశాన్ని టేబుల్ ఎజెండాగా పెట్టి ఆమోదించారు. అయితే, కాగితంపై ఈ నిర?యం ఎంత అదుతేంగా కనిపిస్తుందో.. ఆచరణలో దీని వెనుక అంతటి కఠినమైన సవాళ్లుఉన్నాయన్నది పాలనా నిపుణుల మాట. అసలు ప్రభుత్వం ఎందుకు ఈ నిర?యం తీసుకుంది.. దీని వల్ల సామాన్యుడికి ఒరిగేదేంటి..? క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిక్కుముడులేంటి..? జీహెచ్ఎంసీని విస్తరించాలని రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర? యం వినడానికి బాగానే ఉన్నా.. ఆచరణ లో మాత్రం అడుగడుగునా సవాళ్లు ఎదురుకానున్నాయి. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రస్తుతం కోటికి పైగా జనాభా ఉంది. విస్తరణ తర్వాత 2 కోట్లకుపెరగనుంది.అంటే రాష్ట్ర మొత్తం జనాభాలో దాదాపు సగం జీహెచ్ఎంసీ పరిధిలోనే ఉంటుంది. జీహెచ్ఎంసీ పరిధి ప్రస్తుతం 650 చదరపు కిలోమీటర్లు. విస్తరణ తర్వాత దాదాపు 2,735 చదరపు కిలోమీటర్ల వరకుఉండనుంది. ప్రస్తుతం జీహెచ్ఎంసీ వార్షిక బడ్జె ట్ 8 వేల కోట్లు దాటగా.. విస్తరణ తర్వాత రూ.15 వేల కోట్లు దాటే అవకాశాలున్నా యి. విలీనం జరిగితే ప్రభుత్వం ముందుకు వచ్చే అత్యంత క్లిష్టమైన సమస్య సిబ్బందికొరత. ప్రస్తుతం 650 చ.కి.మీ పరిధిలో ఉన్న జీహెచ్ఎంసీనే సిబ్బంది కొరతతో అల్లాడుతోందిపారిశుధ్య కార్మికులు, దోమల నివారణ, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతంఉన్న సిబ్బందితోనే చెత్త సేకరణ, రోడ్ల నిర్వహణ కష్టంగా ఉంది. ఇప్పుడు అదనంగా 1400 చ.కి.మీ విస్తీర?ం వచ్చి చేరితే.. ఈ సమస్యలను ఎలా పర్యవేక్షిస్తారనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. కొత్తగా వేలసంఖ్యలోఉద్యోగులను నియమించే ఆర్థిక స్తోమత ప్రభుత్వానికి ఉందా అన్నది ప్రశ్నార్థకమే. సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించినా, వారి జీతభత్యాలు తడిసి మోపెడవుతాయి.సిబ్బందిని పెంచకుండా విలీనం చేస్తే.. అటు నగరంలో నూ, ఇటు శివార్లలోనూ సేవలు పడకేసే ప్రమాదం ఉంది. శివారు ప్రాంతాల్లో ఇంకా చాలా చోట్ల అండర్గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేదు. సెప్టిక్ ట్యాంకులపైనే ఆధారపడుతున్నారు. జీహెచ్ఎంసీలో కలిపాక వాటన్నింటికీ డ్రైనేజీ కనెక్షన్ ఇవ్వాలంటే వేల కోట్లు ఖర్చవుతుంది. అలాగే మంచినీటి సరఫరా కోసం జలమండలి తన నెట్వర్క్ను భారీగా విస్తరించాలి. ప్రస్తుతం ఉన్న పైప్లైన్లు శివా రు కాలనీల దాహార్తినితీర్చలేకపోతున్నాయి.ప్రభుత్వం ప్రస్తుతం పన్నులు పెంచబోమని చెబుతున్నప్పటికీ.. ఏకీక ృత పాలన వ చ్చాక పన్నుల ఏకీకరణ తప్పనిసరి అవుతుం ది. ప్రస్తుతం చిన్న మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను తక్కువగాఉంది. జీహెచ్ఎంసీలో విలీనమైతే.. నగరంతో సమానంగా కాకపోయి నా, ప్రస్తుతం ఉన్నదాని కంటే కచ్చితంగా పన్నులు పెరుగుతాయి. చెత్త సేకరణ ఛార్జీ లు, నీటి బిల్లులు, నాలా పన్ను వంటివి అదనపు భారంకావచ్చు. ఇది మధ్యతరగతి ప్రజ లకు ఆందోళన కలిగించే అంశం. 2007లో అప్పటి ప్రభుత్వం 12 మున్సిపాలిటీలను కలిపి జీహెచ్ఎంసీని ఏర్పాటు చేసింది.అల్వాల్, ఉప్పల్, కాప్రా, మల్కాజ్గిరి, ఎల్బీనగర్,రాజేంద్రనగర్ వంటి ప్రాంతాలు నగ రంలో కలిశాయి. విలీనమై 17 ఏళ్లు గడిచినా .. మల్కాజ్గిరి, ఉప్పల్, కాప్రా వంటి ప్రాం తాల్లో నేటికీ సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు. చిన్నపాటి వర్షానికే రోడ్లు మునిగిపోతున్నాయి. అంటే,కేవలం విలీనం చేసినంత మాత్రాన అభివ ృద్ధి జరగదని తేటతెల్లమైంది. సరైన ప్రణాళిక, సరిపడా నిధులు లేకుండా విలీనం చేస్తే.. పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లు అవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాతఅనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని, ఈసారి పక్కా ప్రణాళికతో వెళ్తేనే ఫలితం ఉంటుందని వారు చెబుతున్నారు.విలీన నిర?యం రియల్ ఎస్టేట్ రంగానికి మాత్రం పెద్ద వరంగా మారనుంది. జీహెచ్ఎంసీ లిమిట్స్ అనే ట్యాగ్ పడితే చాలు.. భూముల రేట్లు అమాంతం పెరుగుతాయి. పెద్దఎత్తున వెంచర్లు, హైరైజ్ అపార్ట్మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు వస్తాయి. బిల్డింగ్ పర్మిషన్లు సులభతరం అయితే ద్వారా నిర్మాణ రంగంఊపందుకుంటుంది. రిజిస్ట్రేషన్లు, బిల్డింగ్ పర్మిషన్ల ద్వారా ఖజానాకు భారీగా ఆదాయం సమకూరుతుందిఅయితే, ఓఆర్ఆర్ లోపల ఇంకా వందలాది గ్రామాలు, వ్యవసాయ భూములు ఉన్నాయి. విలీనంతో ఈ ప్రాంతాల్లోపట్టణీకరణ వేగవంత మై.. గ్రామీణ సంస్క ృతి, వ్యవసాయం పూ ర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురై కాంక్రీట్ జంగిల్స్గా మారే ముప్పు లేకపోలేదు. హై డ్రా వంటి సంస్థలుఉన్నా.. రియల్ మాఫియాను అడ్డుకోవడం సవాలే.జీహెచ్ ఎంసీ విస్తరణ అనేది కాలగమనంలో జరగాల్సిన పరిణామమే. అంతర్జాతీ య నగరంగా ఎదగాలంటే ఇది అవసరం. కానీ, ఇది కేవలం సరిహద్దులు మార్చేప్రక్రియగా మిగిలిపోకూడదు. సామాన్యుడికి మెరుగైన జీవన ప్రమాణాలు, నాణ్యమైన రోడ్లు, స్వఛమైన నీరు, కాలుష్యరహిత వా తావరణం అందించినప్పుడే ఈ మెగా సిటీ కల సాకారం అవుతుంది. లేదంటే, సమస్య లచదరంగంలో హైదరాబాద్ మరో క్లిష్టమైన పరిస్థితిలో బందీ అవుతుంది. బ్రాండ్ హైదరాబాద్ ఇమేజ్ పెంచే క్రమంలో.. బస్తీవాసుల బతుకులు చిత్రవధ కాకుండా చూ డాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది.విలీనమవుతున్న27 మున్సిపాలిటీల్లో ఆర్థికంగా భారీ వ్యత్యాసాలు ఉన్నాయి. ము న్సిపాలిటీలుగా మణికొండ, నార్సింగి, కొం పల్లి, బండ్లగూడ జాగీర్, తెల్లాపూర్ వంటివి రియల్ ఎస్టేట్ బూమ్తో కాసుల వర్షం కురిపిస్తున్నాయి. అక్కడమౌలిక వసతులు కొం త మెరుగ్గా ఉన్నాయి. పూర్ మున్సిపాలిటీలుగా జవహర్నగర్, దమ్మాయిగూడ, నాగా రం, తుక్కుగూడ, జల్పల్లి వంటి మున్సిపాలిటీలు ఆదాయం లేక, కనీస రోడ్లు, డ్రైనేజీ లేకసతమతమవుతున్నాయిఅయితే ధనవంతులైన మున్సిపాలిటీల నుంచి వచ్చే మి గులు ఆదాయాన్ని, పేద మున్సిపాలిటీల అభివ ృద్ధికి మళ్లించే అవకాశం ఉంది. దీనివల్ల సమతూకం వస్తుందని ప్రభుత్వం భావి స్తోంది.మణికొండ, నార్సింగి వాసులు తమ పన్నుల డబ్బు తమ ప్రాంత అభివ ృద్ధికి కా కుండా వేరే చోటికి మళ్లిస్తారేమోనని ఆందోళన చెందుతున్నారు. ఇది భవిష్యత్తులో స్థానికంగా అసంత ృప్తికి దారితీయవచ్చు.భవిష్యత్ పరిపాలన ఎలా ఉండాలి?.. విలీనం విజయవంతం కావాలంటే ప్రభు త్వం ఈ కింది చర్యలు తప్పక తీసుకోవాలని పట్టణ ప్రణాళిక నిపుణులు సూచిస్తున్నా రు. మొత్తం నగరాన్ని ఒకే కమిషనర్ పాలించడం అసాధ్యం.ప్రస్తుతం ఉన్న 6 జోన్లను 10- నుంచి 12 జోన్లకు పెంచాలి. జోనల్ కమిషనర్లకు పూర్తి ఆర్థిక, పరిపాలన అధికారాలు ఇవ్వాలి. చిన్న చిన్న సమస్యలకు హెడ్ ఆఫీస్ చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదు.విలీన ప్రాంతాలఅభివ ృద్ధికి వచ్చే ఐదేళ్ల పాటు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. కేవలం అక్కడి పన్నుల ఆదాయంపైనే ఆధారపడకుండా.. ప్రభుత్వం గ్రాంట్ల రూపంలో నిధులు ఇవ్వాలి.యుద్ధ ప్రాతిపదికన ఖాళీలను భర్తీ చేయాలి. ప్రతి 500 ఇళ్లకు ఒక పారిశుధ్య కార్మికుడు ఉండేలా చూడాలి. ఓఆర్ఆర్ చుట్టూ ఉన్న గ్రోత్ కారిడార్లలో ప్రజా రవాణాను మెట్రో, బస్సులు విస్తరించాలి. లేదంటే ట్రాఫిక్ సమస్యలు నరకప్రాయంగా మారుతాయి.ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి నేత ృత్వంలోని ప్రభుత్వం ఈ భారీ నిర?యం వెనుక ప్రధానంగా మూడు బలమైన కారణాలు కనిపిస్తున్నాయి. సమగ్ర అభివ ృద్ధి ప్రస్తుతం కోర్ సిటీ పాత ఎంసీహెచ్ ఒకలా,

విలీన ప్రాంతాలు మరోలా, శివారుమున్సిపాలిటీలు ఇంకోలా అభివ ృద్ధి చెందుతున్నాయిఒక రోడ్డు వేయాలన్నా, డ్రైనేజీ పైప్లైన్ వేయాలన్నా.. ఒక మున్సిపాలిటీ దాటగానే మరో మున్సిపాలిటీ అనుమతులు, నిధుల కొరత అడ్డంకిగా మారుతోంది.ఓఆర్ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని ఒకే పాలనా గొడుగు కిందకు తీసుకురావడం ద్వారా మాస్టర్ ప్లాన్ను ఏకతాటిపై అమలు చేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ను మెగా సిటీగా ప్రాజెక్ట్చేయాలంటే జనాభా, విస్తీర?ం కీలకం2 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర?ం, సుమారు 2 కోట్ల జనాభాతో కూడిన నగరం ఏర్పడితే.. ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివ ృద్ధి బ్యాంక్ , జైకా వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి భారీనిధులు, రుణాలు పొందడం సులభమవుతుంది. రాజకీయంగా చూస్తే.. శివారు ప్రాంతాల్లో ఉన్న వివిధ సమీకరణాలను ఒకే గొడుగు కిందకు తేవడం ద్వారా పాలనపై పట్టు సాధించవచ్చని, తద్వారా నియోజకవర్గాలపునర్విభజన లేదా వార్డుల పెంపు ద్వారా రాజకీయ ప్రయోజనాలు పొందవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.విలీన నిర?యం వెలువడగానే అధికారులు తెర వెనుక భారీ కసరత్తు ప్రారంభించారు. జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు గత కొన్ని రోజులుగా వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. వారు ప్రధానంగా దృష్టి పెట్టిన అంశాలు ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో 150 వార్డులు ఉన్నాయి.జనాభా ప్రాతిపదికన చూస్తే.. కొన్ని వార్డుల్లో లక్షల్లో జనం ఉంటే, మరికొన్నింటిలో వేలల్లోనే ఉన్నారు.ఈ అసమానతలను తొలగించి, కొత్తగా వచ్చే 27 మున్సిపాలిటీలను కలుపుకుని వార్డుల సంఖ్యను 250కు పెంచాలని అధికారులు ప్రణాళిక రచిస్తున్నారు. ప్రస్తుతం ఒక సర్కిల్ రెండు, మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తరించి ఉంటోంది. దీనివల్ల పాలనాపరమైన ఇబ్బందులు వస్తున్నాయి. దీన్ని సవరించి.. ఒక్కో అసెంబ్లీనియోజకవర్గానికి రెండు సర్కిళ్లు ఉండేలా డీలిమిటేషన్ చేస్తున్నారు. ఇప్పటికే కాప్రా, బేగంపేట్ సర్కిళ్లలో ఈ ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన 28 సర్కిళ్లలో పనులు జరుగుతున్నాయని సమాచారం.

# కుమార్తె ప్రేమ వివాహం.. కుటుంబ సభ్యులు ఏం చేశారంటే?

**హైదరాబాద్, డిసెంబర్ 2, పెన్ పవర్:** నేటి కాలంలో ప్రేమ వివాహాలు సర్వసాధారణంగా మారిపోయాయి. అడ్డు చెప్పిన కుటుం బ సభ్యులను లెక్కచేయకుండా యువతి యువకులు ప్రేమ వివా హాలు చేసుకుంటున్నారు. పైగా ఇటీవల కాలంలో ప్రేమవివాహాలలో సినిమాలను మించి మలుపులు చోటు చేసుకుంటున్నాయి. దాడులకు దిగడం.. ప్రతిదాడులకు వెనుకాడకపోవడం.. దారుణాలకు పాల్పడడం వంటి ఘటనలు ప్రేమ వివాహాల సమయంలో చోటుచేసుకుంటూనే ఉన్నాయి.ఇన్ని ఘటనలు జరుగుతున్నప్పటికీ తమ పిల్లల మనస్తత్వాలను పెద్దలు అర్థం చేసుకోలేకపోతున్నారు. పెద్దలకు తగ్గట్టుగా పిల్లలు ఉండలేకపోతున్నారు. ఇలా పరస్పరం ఘర్షణ పూరితమైనవాతావరణంలో ప్రేమ వివాహాలు జరుగుతున్నాయి. కొన్ని సందరాలేలో ప్రేమ వివాహాలలో ఊహించని దారుణాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ఇటువంటి ఘటనల వల్ల ప్రాణాలు కూడా పోతున్నాయి. ఇన్నిజరుగుతున్నప్పటికీ పిల్లల్లో మార్పు రావడం లేదు. పెద్దలకు జ్ఞానోదయం కలగడం లేదు.తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాకు చెందిన ముత్తుకుమార్ అనే యువకుడు గుంటూరు జిల్లాకు చెందిన మాధవి అనేయువతిని గత నెల 16న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కొండగట్టు ఆలయంలో పెళ్లి చేసుకున్నాడు. ఈ విషయం మాధవి కుటుంబ సభ్యులకు తెలిసింది. దీంతో వారు వాహనాలలో వచ్చారు. ముత్తుకుమార్ ఉంటున్నఇంటి అడ్రస్ తెలుసుకుని నేరుగా అక్కడికి వెళ్లారు. తమ కూతురిని వాహనంలో ఎక్కించుకొని బలవంతంగా తీసుకెళ్లారు. ఈ ద ృశ్యం చూస్తుంటే ప్రేమిస్తే సినిమా మాదిరిగా కనిపించిందని చుట్టుపక్కల వారుఅంటున్నారు. వచ్చిన వారంతా ప్రత్యేకమైన వాహనాలలో.. మందీ మార్బలం తో కనిపించారు. దీంతో చుట్టుపక్కల వారు భయభ్రాంతులకు గురయ్యారు.తమ ఇంటి మీదికి వచ్చి.. తమ కుమారుడు వివాహం చేసుకున్నఅమ్మాయిని అలా బలవంతంగా తీసుకెళ్లడం పట్ల ముత్తుకుమార్ కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాదు మాధవిని తీసుకెళ్తున్న సమయంలో ఆమె కుటుంబ సభ్యులు ముత్తుకుమార్, అతని కుటుంబసభ్యుల మీద దాడి చేశారు. దీనికి సంబంధించిన ద ృశ్యాలు సోషల్ మీడియాలో సంచలనంగా మారాయి. అంతేకాదు దాడికి సంబంధించిన ద ృశ్యాలు కూడా సమీపంలో ఉన్న సీసీ కెమెరాలలో రికార్డు అయ్యాయి. దీంతోముత్తుకుమార్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మొత్తానికి ఈ ఘటన మల్యాల ప్రాంతంలో సంచలనం స ృష్టించింది.ముత్తుకుమార్ తో ప్రేమ వ్యవహారం మాధవి ఇంట్లో ఇటీవలతెలిసింది. దీంతో ఆమెను బయటికి వెళ్లకుండా కుటుంబ సభ్యులు జాగ్రత్త పడ్డారు. అయితే మాధవి ఇంట్లో వాళ్లకు తనకు అనారోగ్యంగా ఉందని చెప్పి బయటకు వచ్చింది. ముత్తు కుమార్ ఆమెను అక్కడి నుంచిజగిత్యాల తీసుకువచ్చాడు. తన కుటుంబ సభ్యుల అండదండలతో గత నెల 16న కొండగట్టు ఆలయంలో పెళ్లి చేసుకున్నాడు. ఈ విషయం తెలిసిన మాధవి కుటుంబ సభ్యులు ప్రత్యేకమైన వాహనాల వచ్చి ఆమెనుతీసుకెళ్లారు. చివరికి ముత్తుకుమార్ కుటుంబ సభ్యులపై దాడి కూడా చేశారు.

# అపోలోలో ఘనంగా ఫిజియోథెరపీ గ్రాడ్యుయేషన్ డే

**హైదరాబాద్ పెన్ పవర్:** అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఎఐఎంఎస్ఆర్) పరిధిలోని కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ నిర్వహించిన 2020 బ్యాచ్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. విద్యా ప్రమాణాల్లో నూతనోత్సాహాన్ని నెలకొల్పుతూ, వరుసగా వంద శాతం ఫలితాలు సాధిస్తూ, మెరుగైన ప్లేస్మెంట్లు అందిస్తూ ప్రత్యేక గుర్తింపు సంపాదించిన ఈ కళాశాల నుంచి మరో బ్యాచ్ విజయవంతంగా పట్టాలు అందుకోవడంతో, మొత్తం క్యాంపస్ ఆనందోత్సాహాలతో పండుగ వాతావరణం నెలకొంది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ మాట్లాడుతూ "ఫిజియోథెరపీ పుట్టుక నుంచి జీవనాంతం వరకు ప్రతి దశలో కీలక పాత్ర పోషించే గొప్ప వైద్య రంగం. ప్రపంచవ్యాప్తంగా ఫిజియోథెరపిస్ట్లకు అవకాశాలు విస్తృతంగా పెరుగుతున్నాయి. డిగ్రీతో ఆగిపోకుండా స్పెషలైజేషన్లలో ముందుకు సాగుతూ తల్లిదండ్రులు%-%సంస్థ పేరు, గౌరవం నిలబెట్టాలి" అని అన్నారు.
ప్రిన్సిపాల్ డాక్టర్ వి. కిరణ్ మాట్లాడుతూ "ఫిజియోథెరపీ మనిషి జీవితంలోని ప్రతి దశకు అవసరమైన వైద్యసేవ. విద్యార్థులు తమ జ్ఞానం, నైపుణ్యాన్ని సేవాభావంతో సమాజానికి అందించాలి" అని కోరారు. ఈ ఏడాది విద్యార్థులంతా తమ ఇంటర్న్షిప్లను విజయవంతంగా పూర్తి చేసి గ్రాడ్యుయేషన్కు అర్హులయ్యారని, ఇప్పటి వరకు మూడు బ్యాచ్లు వరుసగా వంద శాతం ఫలితాలు సాధించడం ఈ కళాశాల ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి చేర్చిందని పేర్కొన్నారు. ప్లేస్మెంట్లలోనూ కాలేజ్ నిరంతర పురోగతి కొనసాగిస్తోంది. ఈ సంవత్సరం పలువురు విద్యార్థులు అపోలో ఆసుపత్రులలోనే నియామకాలు పొందగా, మరికొందరు ఇతర ప్రముఖ వైద్య సంస్థల్లో ఉద్యోగాలు సాధించారని డా. కిరణ్ తెలిపారు.
కార్యక్రమంలో ఎఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్ అల్ఫ్రెడ్ జె. ఆగస్టిన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ కె. భాస్కర్రెడ్డి పాల్గొని గ్రాడ్యుయేట్లను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## వైన్ షాపు వద్దని మహిళల అందోళన
# మద్దతు పలికిన బీజేపీ నేతలు

**ఖమ్మం.: పెన్ పవర్:** నగరంలోని 3 టౌన్ బొక్కలగడ్డ ప్రాంతంలో వైన్ షాప్ ముందు బిజెపి ఆధ్వర్యంలో స్థానిక మహిళలు ఆందోళనకు దిగారు. మహిళల ఆందోళనకు బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు మద్దతు తెలిపారు. వైన్ షాప్వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను వాసుదేవరావుకు స్థానిక మహిళలు వివరించారు. వైన్ షాప్ ఉండటం వల్ల కనీసం రోడ్డు పై నడిచే పరిస్థితి లేదని మహిళలు వాపోయారు. వైన్ షాపు వల్ల తాము ఎదుర్కొంటున్నఇబ్బందులను ప్రజాప్రతినిధులకు, అధికారులకు దృష్టికి తీసుకువెళ్లామని స్థానిక మహిళలు తెలిపారు. సర్దు చెప్పేందుకు వచ్చిన పోలీసులకు సమస్యను వివరించారు. వైన్ షాపును ఇక్కడ తరలిస్తామనిలిఖితపూర్వకమైన హామీ ఇప్పించాలని విజ్ఞప్తి చేసారు. తక్షణమే బొక్కలు గడ్డ ప్రాంతంలో ఉన్న వైన్ షాప్ ను తరలించాలని డిమాండ్ చేసారుర. ఈ నేధ్యంలో ఆందోళన చేస్తున్న బిజెపి నాయకులు,స్థానికులకు, పోలీసులకు మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. ఈ ఆందోళనలతో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# తాగిన మైకంలో యువతి హల్ చల్

**కుత్బుల్లాపూర్: పెన్ పవర్:** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధి షాపూర్ నగర్ చౌరస్తాలో ఓ యువతీ అర్ధరాత్రి హల్ చల్ చేసింది. అక్కడే అది గమనిస్తున్న ఓ సోషల్ వర్కర్ సాయి కృష్ణ పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు రంగ ప్రవేశంచేసారు. తాగిన మైకంలో యువతి వాహనదారులకు చుక్కలు చూయించింది. రోడామేస్త్రి నగర్ కు చెందిన ఇందు గా గుర్తించి,యువతిని పోలీసులు తని 108 సాయంతో ఆసుపత్రికి తరలించారు.

# చిన్నారిపై కుక్కల దాడి.. తీవ్ర గాయలు

**రంగారెడ్డి: పెన్ పవర్:** హయత్ నగర్ లోనీ శివగంగ కాలనీ లో 7 ఏళ్ళ చిన్నారిపై వీధి కుక్కలు దాడి చేసాయి. ఆరు బయట ఆడుకుంటున్న బాలుడిపై దాదాపుగా 10కుక్కలు దాడి చేయటంతో నడుము.పిక్కలపై, చెవి మొత్తం ఉడిపోవటంజరిగింది.కాలనీ వాసులు వెంటనే స్పందించి బాలుడిని నల్లకుంట హాస్పిటల్ తరలించారు. నగరంలో చాలా చోట్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నప్పటికి జీహెచ్ఎంసి అధికారులు పట్టించుకోవటం లేదని అగ్రహంవ్యక్తం చేసారు..

# హైదరాబాద్ చేరుకున్న మదీనా ఘటన క్షతగాత్రుడు షోయబ్

**శంషాబాద్: పెన్ పవర్:** షోయబ్ శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. సౌదీ అరేబియాలోని మదీనా సమీపంలో జరిగిన విషాదకరమైన బస్సు ప్రమాదంలో 46 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయిన షోయబ్ ఈరోజు హైదరాబాద్కు తిరిగి వచ్చి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నాడు. ప్రయాణం జరిగిన ఐదు నిమిషాల వ్యవధిలోనే ప్రమాదం జరిగిందని, ప్రమాదానికి గురైన వాహనం పెట్రోల్ లేదా డీజిల్ ట్యాంకర్ కాదా అనేది ఇంకా స్పష్టంగా తెలియదని ఆయన పేర్కొన్నారు. క్లిష్ట సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన మద్దతు మరియు సహాయానికి షోయబ్ కృతజ్ఞతలు తెలిపాడు.

# దేశంలో ఏడో ర్యాంక్ - తెలంగాణలో మొదటి స్థానం

**-ఉత్తమ పోలీస్ స్టేషన్గా మెరిసిన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్**

**మేడ్చల్: పెన్ పవర్:** దేశవ్యాప్తంగా మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ ఎంపిక చేసిన ఉత్తమ పోలీస్ స్టేషన్లలో శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ 7వ స్థానాన్ని, తెలంగాణలో మొదటి స్థానాన్ని సాధించింది. పోలీస్ స్టేషన్ పనితీరు, రికార్డుల నిర్వహణ, బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, ఫిర్యాదులకు సమయానుకూల పరిష్కారం చూపించడం వంటి అంశాలను మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ పరిగణనలోకి తీసుకుంది. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, గార్డెనింగ్, ఉత్తమ సీసీటీఎన్ఎస్ పని, సిబ్బంది నైపుణ్యం వంటి అంశాలు కూడా పరిశీలనలో ఉన్నాయి. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా 10 ఉత్తమ పోలీస్ స్టేషన్లను ఎంపిక చేసే ఈ ప్రక్రియలో, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్కు చెందిన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ రాష్ట్రంలో అగ్రస్థానాన్ని, దేశంలో ప్రతిష్టాత్మకమైన ఏడో ర్యాంకును సాధించడం విశేషం. ఈ సందర్భంగా మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, ఏడీసీపీ మేడ్చల్ పురుషోత్తం, శ్రీనాథ్ షామీర్పేట్ ఇన్స్పెక్టర్ ఏసీపీ పేట్ బషీరాబాద్ బాలగంగిరెడ్డి, శామీర్ పేట్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్తో పాటు సిబ్బందిని అభినందించారు.

# 7న జాకీర్ హుస్సేనకు నివాళిగా సంగీత ప్రదర్శన

**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ నెల 7న ఉస్తాద్ జాకీర్ హుస్సేనకు నివాళిగా మాదాపూర్ లోని శిల్పకళా వేదికపై సితార్లో సిద్ధహస్తు డైన నీలాద్రికుమార్ సంగీత ప్రదర్శన ఇవ్వనున్నారు. ముంబైలోని ఎన్ఎంఏసీ సీలో తన తొలి ప్రదర్శన ఇచ్చిన ఆయన ప్రస్తుతం ఆర్ఎన్హెచ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. బేగంపేటలోని పర్యాటక భవన్లో ఆర్ఎన్ హెచ్ ఈవెంట్స్ వ్యవస్థాపకురాలు రేష్మ నవాజ్ హుస్సేన్, డైరెక్టర్ ముఖేష్ అగర్వాల్ కార్యక్రమ వివరాలు వెల్లడించారు. పలువురు కళా కారులు ఇందులో పాల్గొని అలరిస్తారని తెలిపారు.

# నగరంలో మళ్లీ ఐటి అధికారుల సోదాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగరంలో మళ్ళీ ఐటీ అధికారుల సోదాలు జరిగాయి. ఈ సారి వూడ్ బ్రిడ్జి హోటల్ పై అలాగే యజమాని ఇంటిలో కూడా సోదాలు జరిగాయి. ఇటీవల పిస్తా హౌస్, మెహెఫీల్, షా గౌస్ హోటల్లు, యజమానుల ఇల్లు, కార్యాలయాలల్లో ఐటీ అధికారులు తనిఖీలు చేసిన విషయం తెలిసిందే. మంగళవారం నాడు వూడ్ బ్రిడ్జి హోటల్ పై అలాగే యజమాని ఇంటిలో కూడా సోదాలు జరిగాయి. షా గౌస్, పిస్తా హౌస్, మెహెఫీల్ యాజమానులకు వుడ్ బ్రిడ్జి యజమానులకు ఉన్న సంబంధాలుపై ఐటీ అధికారులు ఆరా తీస్తున్నారు. బ్లాక్ మనీ తో పాటు పన్ను ఎగవేతకు పాల్పడిన వారిపై తనిఖీలు చేస్తున్నారు ఐటీ అధికారులు.

# ఫుట్ బాల్ ప్రాక్టీస్ లో రేవంత్...

**హైదరాబాద్, డిసెంబర్ 2, పెన్ పవర్:** తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీతో జరగనున్న ఎగ్జిబిషన్ మ్యాచ్ కోసం ఉప్పల్‌లో సీరియస్‌గా ప్రాక్టీస్ చేస్తున్నారు. డిసెంబర్ 13న ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయక్రికెట్ స్టేడియంలో జరిగే 'గోట్ కప్' ఫ్రెండ్లీ మ్యాచ్‌లో సీఎం తన జట్టుతో కలిసి మెస్సీ టీమ్‌తో పోటీపడనున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఫుట్ బాల్ అంటే చాలా ఇష్టం. గతంలో కూడా..ఆయన హెచ్ సీయూ స్టూడెంట్స్ తో

కలిసి ఫుట్ బాల్ ఆడిన సందరాలేు ఉన్నాయి. వివిధ మైదానాల్లో ఆటవిడుపుగా ఫుట్ బాల్ ఆడారు. ఇప్పుడు ఏకంగా మెస్సీతో కలిసి ఆడే అవకాశం రావడంతో మరింత చురుగ్గా ప్రాక్టీస్ చేస్తున్నారు. గోట్ ఇండియాటూర్' భాగంగా ఈ ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను నిర్వహిస్తున్నారు. మెస్సీ టీంతో తలపడే జట్టుకు ముఖ్యమంత్రి రేవంత్ కెప్టెన్సీ వహించే అవకాశం ఉంది. ప్రభుత్వ స్కూల్స్‌కు చెందిన ఫుట్ బాల్ ప్లేయర్లు రేవంత్ టీంలోఆడనున్నారు. ఆర్‌ఆర్ 9 జెర్సీతో సీఎం బరిలోకి దిగనున్నారు. ఎంతో బిజీ ఉన్నప్పటికీ ఈ మ్యాచ్ కోసం సీఎం రేవంత్ ఫుట్‌బాల్ ప్రాక్టీస్ చేస్తున్నారు. ఫుట్‌బాల్ ప్రాక్టీస్ చేస్తున్న సీఎం రేవంత్ ఫొటోలు ప్రస్తుతం సోషల్

మీడియాలో వైరల్‌గా మారాయి. అలాగే ఈ ఫోటోలను కాంగ్రెస్ శ్రేణులు, రేవంత్ అభిమానులు షేర్ చేస్తున్నారు.ఫుట్‌బాల్ ఇష్టపడే సీఎం రేవంత్ రెడ్డి, తన వర్క్ షెడ్యూల్‌లో రాత్రి సమయాల్లో కూడా ప్రాక్టీస్ చేస్తున్నారు.ఉప్పల్ స్టేడియంలో స్థానిక ఫుట్‌బాల్ ఆటగాళ్లతో కలిసి ముమ్మరంగా ప్రాక్టీస్ చేశారు. ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ 14 సంవత్సరాల తర్వాత ఇండియాను మళ్లీ సందర్శిస్తున్నాడు. GOATఇండియా టూర్ 2025 పేరిట డిసెంబర్ 13 నుంచి 15 వరకు నాలుగు నగరాల్లో ఈ టూర్ జరగనుంది. ఫుట్‌బాల్, సంగీతం, సాంస్కృతిక కార్యక్రమాలు, ఫ్యాన్ మీటింగ్‌లతో కూడిన ఈ ఈవెంట్ బిజీగా సాగనుంది. మెస్సీ టూర్ డిసెంబర్ 13న కోల్‌కతాలో ప్రారంభమై, హైదరాబాద్, ముంబై, ఢిల్లీలో జరిగి ముగుస్తుంది. ఇది ఫుట్‌బాల్ మ్యాచ్‌లు, కాన్సర్ట్‌లు, చారిటీ ఈవెంట్‌లు, మీట్-అండ్-గ్రీట్ సెషన్‌లతో కూడిన మల్టీ-సిటీ ఫెస్టివల్‌వంటివి ఉంటాయి. టికెట్లు జొమాటో డిస్ట్రిక్ట్ యాప్ ద్వారా అందుబాటులో ఉన్నాయి. మెస్సీ డిసెంబర్ 12న కోల్‌కతాలో ల్యాండ్ అవుతాడు. 2011 తర్వాత మెస్సీ మొదటి ఇండియా సందర్శన. ఈ టూర్‌కుకారణం 2025 దుర్గా పూజల్లో కోల్‌కతాలో మెస్సీ స్టాచ్యూ ఏర్పాటు. ప్రమోటర్ సతద్రు దత్తా 8 నెలలు ప్రయత్నించి మెస్సీ, అతని తండ్రి జార్జ్‌తో సమావేశమై, ఫిబ్రవరి 2025లో ఫైనల్ ప్లాన్ ఆమోదించారు.

# వేరు వేరు ఘటనల్లో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య




**మేడ్చల్: పెన్ పవర్:** బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రగతి నగర్ లో ఉరేసుకుని విద్యార్థి మంజునాథ్(18) ఆత్మహత్య చేసుకొన్నాడు. ప్రగతి జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మంజునాథ్ తన నివాసం లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని ఆసుపత్రి కి తరలించి దర్యాప్తు చేస్తున్నరు.మరో ఘటనలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని కాలేజీలో ఆత్మహత్య చేసుకుంది. బాచుపల్లి శ్రీ చైతన్య ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని వర్షిత ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది . మహబూబ్నగర్ జిల్లా మక్తల్ కుచెందిన వర్షిత (16) ఉరివేసుకుని ఆత్మహత్య కు పాల్పడింది.. హాస్టల్ నిర్వాహకుల సమాచారం తో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు..వర్షిత మృతదేహాన్ని ఆసుపత్రి కి తరలించారు.

# వచ్చే మార్చి 1 న కిమ్స్ ప్రాంగణంలో 3వ ప్రపంచ తెలుగు మహా సభలు

**అమలాపురం: పెన్ పవర్:** వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 28, మార్చి 1 వ తేదీలలో అంబేద్క ర్ కోనసీమ జిల్లా అమలాపురం కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలో 3వ ప్రపంచ తెలుగు మహా సభలు నిర్వహిస్తున్నట్లు చైతన్య విద్యా సంస్థల ఛైర్మన్‌చైతన్య రాజు తెలిపారు.అమలాపురం కిమ్స్ వైద్య కళాశాలలో జరిగిన కార్యక్ర మంలో తెలుగు మహాసభల పోస్టర్ ను రాష్ట్ర ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, ఎమ్మెల్యే అయితాబ త్తుల ఆనందరావు ఆవిష్కరించా రు.ఈ

సందర్భంగా ఛైర్మన్ చైతన్య రాజు మాట్లాడుతూ తెలుగు మహా సభలకు తొలి రోజున రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, రెండవ రోజున ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ హాజరవుతారని తెలిపారు.పలువురుకేంద్ర మంత్రు లు, రాష్ట్రాల గవర్నర్ లు, ప్రముఖ సాహితీ వేత్తలు, కవులు కళాకారు లు తెలుగు పండుగలో పాల్గొంటా రని పేర్కొన్నారు.తెలుగు భాష, సాహిత్య సంస్కృతుల సమ్మేళనమే ప్రపంచ తెలుగు మహాసభ ల

ఉద్దేశమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు భాషాభిమానులను ఏకం చేసే అద్భుత వేదిక తెలుగు మహా సభలని ఈ వేడుకలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని చైతన్య రాజు కోరారు.అయిదు వేదికలపై వివిధరంగాలలో నిష్ణాతు లైన సుమారు 1600 మంది ప్రము ఖులను సత్కరించడం జరుగుతుందన్నారు. పలువురు తెలుగు ప్రముఖులను అవార్డులతో సత్కరించడం జరుగుతుందని చైతన్య రాజు తెలిపారు. తెలుగు మహాసభల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ రావు, బొమ్మి ఇజ్రాయిల్, కిమ్స్ ఛైర్మన్ చైతన్య రాజు, అమలాపురం పట్టణ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలంలో వైభవంగా ఏకాదశి తిరువీధి పల్లకి సేవ

**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానంలో ఏకాదశి పర్వది నాన్ని పురస్కరించుకొని సింహగిరి పై స్వామి వారి తిరువీది పల్లకి సేవ అత్యంత వైభవంగా నిర్వహించా రు.ఈ సందర్భంగా శ్రీవరాహలక్ష్మీనృసింహస్వామి, అమ్మవార్లను సుందరంగా అలంకరించి పల్లకిలో ఉంచి, నాదస్వర, వేద మంత్రాల తో బేడా మండపం లో ఊరేగించారు.ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి కె . తిరుమలేశ్వరావు పర్యవేక్షణఅధికారి కె వెంకటేశ్వ రరావుస్థానాచార్యులు,పండితులు, అర్చకుల పర్యవేక్షణలో ఈ పల్లకి సేవ కనుల పండుగ గా సాగింది. తిరువీధి పల్లకి సేవలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని పునీతులయ్యారు.పల్లకిసేవ అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# కేబినెట్ ప్రక్షాళన శ్రీధర్ బాబుకు కీలక బాధ్యతలు

**హైదరాబాద్, డిసెంబర్ 2, పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో త్వరలో పునర్వ్యవస్థీకరణ జరగబోతోంది. మరో వారం, పదిరోజుల్లో ఈ మార్పులు ఉండే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలోసుమారు నలుగురు లేదా ఐదుగురు మంత్రులను తప్పించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ పునర్వ్యవస్థీకరణలో ముఖ్యంగా కొత్త వారికి చోటు కల్పించడంతో పాటు, పార్టీ విధేయత, సామాజిక సమీకరణాలు కీలకంగామారనున్నాయికాంగ్రెస్ పార్టీకి ఇటీవలే తిరిగి వచ్చిన మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లా రాజకీయాలపై ఇదిప్రభావం చూపనుంది.ప్రస్తుత మంత్రుల్లో ఒకరైన జూపల్లి క ృషా?రావును మంత్రివర్గం నుండి తప్పించే అవకాశం ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.కొండా సురేఖ స్థానంలో ఉత్తమ్ పద్మావతికి అవకాశంమంత్రి కొండాసురేఖను తప్పించి, ఆమె స్థానంలో మాజీ పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీమణి, మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి మంత్రి పదవి దక్కవచ్చని తెలుస్తోంది.ప్రస్తుతం మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డినికేంద్ర రాజకీయాలకు పంపి, ఏఐసీసీలో కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు సమాచారం.మంత్రి పొన్నం ప్రభాకర్ను తప్పించి, ఆయన స్థానంలో ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్కు మంత్రివర్గంలో చోటు కల్పించేయోచనలో అధిషా'నం ఉన్నట్లు తెలుస్తోంది. పొన్నం ప్రభాకర్‌ను ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించే అవకాశం ఉంది.ప్రస్తుత మంత్రి శ్రీధర్ బాబును కీలకమైన హెూంమంత్రిత్వ



శాఖకు మార్చడంతో పాటు, రాష్ట్ర పీసీసీచీఫ్ బాధ్యతలను కూడా అప్పగించే ఆలోచనలో పార్టీ నాయకత్వం ఉన్నట్లు సమాచారం.ఈ పునర్వ్యవస్థీకరణ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన టీమ్‌ను మరింత బలోపేతం చేసుకోవాలని, వచ్చే ఎన్నికలను ద ృష్టిలో ఉంచుకుని సామాజిక, ప్రాంతీయ సమతుల్యతను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ మార్పులపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# హైదరాబాద్ సిటీపై కోకాపేట ఎఫెక్ట్ సొంత ఇంటి కలగా మారుతున్న వేళ




**హైదరాబాద్, డిసెంబర్ 2, పెన్ పవర్:**
హైదరాబాద్‌లో ఇప్పుడు ఔటర్ రింగ్ రోడ్ సమీపానికి వెళ్లి ఓ 1000 ఎస్ఎఫ్టీ అపార్టుమెంట్ కొనుక్కోవాలంటే కనీసం కోటి రూపాయలు అవుతోంది. ఇక స్కై స్క్రాపర్లలో అయితే కనీసం రెండు కోట్లు అవుతోంది. ఓమధ్యతరగతి జీవి .. కోటి పెట్టి ఇల్లు కొనగలరా?. రూ. 50 లక్షలు అయితేనే జీవితాంతం ఈఎంఐ కట్టుకుంటూ ఓ ఇల్లు కొనగలరు?. అలాంటి పరిస్థితుల్లో భూముల రేట్లను వేలం పెట్టి మరీ రికార్డుల మీద రికార్డులుస ృష్టించే దిశగా అమ్ముతూంటే.. ఇక మధ్యతరగతికి అందుబాటులో ఇళ్లు ఉంటాయా?ప్రభుత్వం కోకాపేట్‌లో భూములు వేలం వేస్తోంది. ఒక్క ఎకరానికి 150 కోట్లు దాటిపోతోంది. ఈ ధరలు చూస్తుంటే సామాన్యులకుఇల్లు కొనడం కలలా మారిపోయింది. ఈ వేలాలు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు బాగా లాభం చేస్తున్నాయి. బడా రియల్ ఎస్టేట్ సంస్థలు భూములు కొని లగ్జరీ ఫ్లాట్లు కడుతున్నాయి. కోకాపేటలో ఒక్కో ఫ్లాట్ 4 నుంచి10 కోట్ల వరకు ఉంటుంది. ఈ ఫ్లాట్లు కొనేవాళ్లు కేవలం బాగా సంపాదించే వాళ్లే. కోకాపేట్ ధరలు పెరిగితే దాని పక్కనే ఉన్న మణికొండ, నర్సింగి, గచ్చిబౌలి ధరలు కూడా పెరుగుతాయి. ఆ తెల్లాపూర్, ఆ తర్వాత కొల్లూరు వరకూ ఇప్పుడు మధ్యతరగతి వాళ్లు హైదరాబాద్‌లో ఇల్లు కొనాలంటే కనీసం 1.5 నుంచి 2 కోట్లు కావాలి. ప్రభుత్వానికి వేలం ద్వారా వేల కోట్లు వస్తున్నాయి. ఆ డబ్బుతో రోడ్లు, మెట్రో విస్తరణ, ఇతరఅభివ ృద్ధి పనులు చేస్తామని అంటోంది. కానీ పథకాల అమలు కోసమే అని అందరికీ తెలుసు. ఇప్పుడు హైదరాబాద్‌లో రెండే రకాల ఇళ్లు ఎక్కువగా కనిపిస్తున్నాయి %-- % చాలా ఖరీదైన లగ్జరీ ఫ్లాట్లు, లేదా నగరంబయట చాలా దూరంలో ఉండే చిన్న ఫ్లాట్లు. మధ్యలో మధ్యతరగతి వాళ్లకు తగిన ఇళ్లు దాదాపు లేవు. గతంలో బంజారా హిల్స్, జూబ్లీ హిల్స్ మాత్రమే ఖరీదుగా ఉండేవి. ఇప్పుడు కోకాపేట్, గచ్చిబౌలి కూడా అలాంటిస్థాయికి వచ్చేశాయి. ఇక హైదరాబాద్ నగరం మొత్తం మధ్యతరగతి వారికి ఇల్లు లేదు అన్నట్టు మారిపోతోంది. ప్రభుత్వం ఇలాగే వేలాలు పెడుతూ పోతే రేపు మధ్యతరగతి వాళ్లు నగరం బయటకు వెళ్లిపోవాల్సి వస్తుంది.లేదా ఇల్లు కొనే కలనే వదులుకోవాల్సి వస్తుంది. డబ్బు ఉన్నవాళ్లకు హైదరాబాద్ స్వర్గం అయిపోతోంది. డబ్బు లేని వాళ్లకు ఇక్కడ స్థలం లేకుండా పోతోంది.ప్రభుత్వం ఆదాయం మాత్రమే చూసుకుంటోంది. వేలం వల్ల ఏర్పడే సామాజిక, ఆర్థిక పరిస్థితుల మార్పును ఊహించడం లేదు. కొంత మంది బిల్డర్లు భారీగాఖర్చు పెట్టి భూములు కొనుగోలు చేయడం వల్ల ఆ ప్రభావం హైదరాబాద్ మొత్తం పడుతుంది. రియల్ ఎస్టేట్ భూమ్ ఉందనిచెప్పి అన్ని చోట్లా ధరలు పెంచుతారు. గత కొంత కాలంగా ఇదే జరుగుతోంది. చిన్న బిల్డర్లు.. ఏ సౌకర్యాలు లేని అపార్టుమెంట్లలోనే ఇప్పుడు డబుల్ బెడ్ రూం 70 లక్షలకు అమ్ముతున్నారంటే.. ఇక సామాన్యుడుఎలా సొంత ఇంటి కలను నిజం చేసుకోగలడు. హైదరాబాద్‌లో ఒక్క ఐటీ వర్గం... అది కూడా ఉన్న వైట్ కాలర్ జాబ్స్ చేసే వారికి మాత్రమే ప్రస్తుతం ఇళ్ల కొనుగోలుకు అందుబాటులో ఉన్నాయి. వారి డిమాండ్‌పరిమితం. త్వరలో ఈ బూమ్ బద్దలయ్యే అవకాశం ఉంది. మరో వైపు మధ్యతరగతికి అందుబాటు ధరల ఇళ్లను నిర్మించడానికి సిద్ధమే కానీ.. భూమి తక్కువ ధరకు ప్రభుత్వం ఇస్తే చాలని అంటున్నారు. వందల కోట్లుపెట్టి భూమి కొని.. తక్కువ ధరలకు ఎలా అమ్ముతామని ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వం ఆదాయం కోసమే వేలం వెర్రిగా భూములను వేలం వేస్తే.. ఆ ప్రభావం మధ్యతరగతిపై ఎక్కువగా పడుతోంది. దీనికి పరిష్కారాన్నిప్రభుత్వం కూడా ఆలోచించాల్సిందే.

# కన్నీళ్లు తెప్పిస్తున్న రైతు ఆత్మహత్య

**ఖమ్మం, డిసెంబర్ 2,పెన్ పవర్:**
వ్యవసాయం చేస్తున్న రైతులకు ఎన్నో నష్టాలు వస్తున్నాయని, అతికష్టమ్మీద పంట పండిస్తే దానికి మద్దతు ధర రాదని ఆవేదన వ్యక్తం చేస్తూ కౌలు రైతు బానోతు వీరన్న ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రభుత్వమేరైతులను ఆదుకోవాలని, ఎక్కువ మద్దతు ధర ఇవ్వాలని, సబ్సిడీలు ఇచ్చి ఆదుకోవాలని.. తమకు ఆత్మహత్యలు తప్ప మరో మార్గం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ బానోతు వీరన్న సెల్ఫీ వీడియోలో ఆవేదన వ్యక్తంచేశారు. పురుగుల మందు తాగిన తరువాత తమ బాధను చెప్పుకుంటూ తీసిన సెల్ఫీ వీడియో వైరల్ అవుతోంది. రైతు ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు.ఖమ్మంజిల్లా నేలకొండపల్లిలో కౌలు రైతు బానోతు వీరన్న పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం అన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. పురుగుల మందు తాగుతూ.. పండించిన పంటకు ధర రాక,అప్పులు తీర్చే దారిలేక చనిపోతున్నానని.. మద్దతు ధర కల్పించాలని వీరన్న తీసుకున్న సెల్ఫీ వీడియో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన మోసాలకు నిదర్శనం అని విమర్శించారు.కౌలు రైతు వీరన్నది ఆత్మహత్యకాదు, ప్రభుత్వం చేసిన హత్య. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయని కారణంగా ఆర్థిక తోడ్పాటు లేక, అప్పులు భారమై రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎన్నికలకు ముందు కౌలురైతులకు ఏడాదికి రూ. 15,000 రైతుభరోసా ఇస్తామని బాండ్లు రాసిచ్చి, ఓట్లు వేశాక రైతులను మోసం చేయడం దుర్మార్గం. పండించిన పంటను కొనే దిక్కులేక, మద్దతు ధర రాక, దళారుల దోపిడీకి రాష్ట్ర వ్యాప్తంగా రైతులు బలవుతున్నారు. సెల్ఫీ వీడియోలో రైతు వీరన్న చెప్పిన మాటలకైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి చలనం వస్తుందా?. ఇచ్చిన హామీ ప్రకారం కౌలు రైతులకు ఎప్పుడు రైతు భరోసా ఇస్తారు. ఇంకెంత మంది రైతులనుబలి తీసుకుంటారు?' అని హరీష్ రావు ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా పర్యటనలో కౌలు రైతు బానోతు వీరన్న కుటుంబాన్ని పరామర్శించాలని, ఆ కుటుంబానికి ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలనిడిమాండ్ చేశారు. రైతులు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని విన్నవిస్తున్నాం. కాంగ్రెస్ మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా కలిసి పోరాటం చేద్దాం. రైతులకు అండగాబీఆర్ఎస్ పార్టీ ఉంటుంది. తెలంగాణలో మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే.. రైతులకు మళ్లీ మంచి రోజులు వస్తాయని' హరీష్ రావు అన్నదాతలకు సూచించారు.

# వైసీపీలోనే ఉంటామంటున్న ఎమ్మెల్సీలు

**విజయవాడ, డిసెంబర్ 2, పెన్ పవర్:**
వైసీపీ 2024 ఎన్నికల్లో చెలరేగిన పరాజయం తర్వాత, పార్టీలో అసంత ృప్తి మొదలైంది. ఈ ఆరుగురు ఎమ్మెల్సీలు 2024-2025 మధ్య కాలంలోనే తమ రాజీనామాలు సమర్పించారు. పార్టీ నిర్వహణలో అసంత ృప్తి, వ్యక్తిగత కారణాలు, కూటమి వైపు మొగ్గు చూపడం వంటి కారణాలతో వారు రాజీనా ఇచ్చారు. చైర్మన్ మోషేన్ రాజు ఈ రాజీనామాలను ఆమోదించలేదు. తమ రాజీనామాలు ఆమోదించడం లేదని.. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ హైకోర్టుకు వెల్లారు. నవంబర్ 26న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చైర్మన్ మోషేన్ రాజుపై తీవ్ర అసంత ృప్తి వ్యక్తం చేసింది. జయమంగళ వెంకటరమణ రాజీనామా చేసి ఏడాది గడుస్తున్నా నిర?యం తీసుకోకపోవడం అక్రమం, ఏకపక్షపాతం, ప్రక్రియల దుర్వినియోగం గా హైకోర్టు భావించింది. మండలి చైర్మన్‌కు 4 వారాల్లోపు విచారణ పూర్తి చేసి నిర?యం తీసుకోవాలని సూచించింది.ఈ ఆదేశాలతో ఆరుగురు ఎమ్మెల్సీలు సోమవారం విజయవాడలోని మండలి కార్యాలయంలో చైర్మన్‌ను కలిశారు. వారు వ్యక్తిగతంగా హాజరై, రాజీనామాలు ఆమోదించాలన్నారు. చైర్మన్ మోషేన్ రాజు హైకోర్టు ఆదేశాల ప్రకారం 4 వారాల్లోపు విచారణ పూర్తి చేసి నిర?యం తీసుకోవాలి. ఈ ఆరుగురు ఎమ్మెల్సీలు ఇప్పటికి కూటమి పార్టీల్లో చేరిపోయారు. పోతుల సునీత, జకియా ఖానం బీజేపీలో చేరారు. జయమంగళ వెంకటరమణ జనసేన పార్టీలో చేరారు. మర్రి రాజశేఖర్, కర్రి పద్మశ్రీ, బల్లి కల్యాణ చక్రవర్తి టీడీపీలో చేరారు. వీరి రాజీనామాలు ఆమోదిస్తే.. ఆరు స్థానాలు ఖాళీ అవుతాయి. వాటికి ఉపఎన్నికలు వస్తే వైసీపీ ఒక్క చోట కూడా గెలిచే అవకాశం లేదు. సభలో బలం లేదనందున అన్ని సీట్లు మళ్లీ కూటమి గెలిచే అవకాశం ఉంది. అందుకే వైసీపీకి చెందిన శానసమండలి చైర్మన్ మోషన్ రాజు ఆమోదించేదుకు ఆలస్యం చేస్తున్నట్లుగా టీడీపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి.



ఆ ఇద్దరు యూ టర్న్
రాజీనామాలు చేసిన ఆరుగురు వైసీపీ ఎమ్మెల్సీల్లో ఇద్దరు వెనక్కి తగ్గుతున్న సూచనలు కనిపిస్తున్నారు. మండలి చైర్మన్ గా కూడా ఉన్న జకియా ఖానం తన రాజీనామ లేఖను ఉపసంహరించుకున్నట్లు శాసన మండలి చైర్మెన్ మోషేన్ రాజుకు చెప్పారు. రాజీనామాపై విచారణకు వచ్చిన ఆమె విచారణలో రాజీనామా ఉపసంహరమ లేఖ రాసి ఇచ్చిన ట్లుగా తెలుస్తోంది. 13 -5-2025 న ఎమ్మెల్సీ పదవికి రాజీనామ చేశారు జకియా ఖానం. పునరాలోచనకు ఛైర్మెన్ మోషేన్ రాజు సమయం ఇవ్వడంతో తాను పునరాలోచన చేసుకున్నానని రాజీనామా లేఖ ఉపసంహరించుకున్నానని చైర్మెన్ మోషేన్ రాజుకు లేఖ ఇచ్చారు. జకియాఖానం నిర?యాన్ని ఆమోదిస్తూ ఆమె రాజీనామా లేఖను తిరస్కరించారు. మరో ఎమ్మెల్సీ పోతుల సునీత విచారణకు హాజరు కాలేదు. పోతుల సునిత విచారణ హాజరు కాకపోవడంపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. గతంలో టీడీపీలో ఉండే ఆమె.. తర్వాత వైసీపీలో చేరారు. వైసీపీలో పోటీకి అవకాశం రాలేదు. ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. వైసీపీలో ఉన్నప్పుడు చంద్రబాబు కుటుంబంపై అనుచితంగా మాట్లాడటంతో నారా లోకేష్ ఆమెపై పరువు నష్టం కేసులు వేశారు. టీడీపీ అధికారంలోకి రావడంతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. కానీ టీడీపీలో చేర్చుకోలేదు. దాంతో బీజేపీలో చేరారు. జకియా ఖానం కూడా టీడీపీ అధికారంలోకి వచ్చిన మొదట్లో నారా లోకేష్ ను కలిశారు. కానీ ఆమెను చేర్చుకునే విషయంలో కడప జిల్లా నేతలు అంగీకరించకపోవడంతో పట్టించుకోలేదు. దాంతో ఆమె బీజేపీలో చేరారు. జకియా ఖానం, పోతుల సునీత ఇద్దరూ బీజేపీలో చేరారు. జకియా ఖానం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికై, మొదటి ముస్లిం మహిళగా డిప్యూటీ చైర్మన్ పదవిని పొందారు. 2024 అక్టోబర్‌లో తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో విపీ బ్రేక్ దర్శన టికెట్లను బ్లాక్‌మార్కెట్ చేసిన ఆరోపణలతో వచ్చాయి. ఈ కేసులో ఆమె, పీఆర్వో కృష? తేజ, మరొకరి మీద కేసు నమోదైంది. బీజేపీలో చేరిన తర్వాత, ఆమె ప్రధానమంత్రి మోదీ పాలిటిక్స్‌ను ప్రశంసించారు. మోదీ ముస్లిం మహిళలకు సమానత్వం, పేదలకు న్యాయం చేశారు. ఆయన తండ్రి పాత్ర పోషిస్తున్నారు అని చెప్పారు. ఇప్పుడు అనూహ్యంగా ఆమె రాజీనామాపై వెనక్కి తగ్గడంతో వైసీపీలోనే కొనసాగేందుకు నిర?యం తీసుకున్నారని అనుకోవచ్చు. జకియా ఖానం ఎమ్మెల్సీగా పదవి కాలం వచ్చే ఏడాది జూలై వరకే ఉంది. అంటే మరో ఏడు నెలలు మాత్రమే ఉంది. ఇప్పుడు రాజీనామా ఆమోదించిన కేంద్ర ఎన్నికల సంఘం..ఉపఎన్నిక నిర్వహించే అవకాశం లేదు. ఏడాది కిందటే రాజీనామా చేసినపుడు ఆమోదించి ఉంటే మిగతా పదవి కాలం వరకూ ఎన్నిక నిర్వహించేవారు. ఇప్పుడా అవకాశం లేదు. అయితే పోతుల సునీత పదవీ కాలం మాత్రం 2029 వరకూ ఉంది. ఆమె రాజీనామా ఆమోదిస్తే వచ్చే ఉపఎన్నికలో మళ్లీ ఆమెకే చాన్స్ ఇస్తారో లేదోక్లారిటీ లేకపోవడంతో విచారణకు హాజరు కాలేదని తెలుస్తోంది.

# కొత్త స్ట్రాటజీలో వైసీపీ

**కాకినాడ, డిసెంబర్ 2, పెన్ పవర్:**
వచ్చే ఎన్నికలే ధ్యేయంగా రాజకీయ పార్టీలు పావులు కదుపుతున్నాయి. అవి చేయని ప్రయత్నం అంటూ లేదు. తెలుగుదేశం పార్టీ కూటమిలో జనసేన, బిజెపి ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే ఉంది. టిడిపి కూటమికి కాపులతో పాటు కమ్మ సామాజిక వర్గం అండగా ఉంది. మొన్నటి ఎన్నికల్లో బీసీలు సైతం అండగా నిలవడంతో కూటమి ఘనవిజయం సాధించింది. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రెడ్డి సామాజిక వర్గంతో పాటు దళిత ఓటు బ్యాంకు ఉంది. అయితే ఆ రెండు సామాజిక వర్గాల్లో సైతం మొన్నటి ఎన్నికల్లో చిన్నపాటి చీలిక వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణ పరాజయానికి కూడా అది ఒక కారణం. అయితే ఏపీలో పెద్ద సామాజిక వర్గంగా ఉన్న కాపులు ఎవరికి మద్దతు తెలిపితే వారే విజయం సాధిస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు అదే కాపు సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కాపుల్లో చీలిక తెచ్చి రాజకీయ లబ్ధి పొందాలని భావిస్తోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే దళిత కార్డు ఒకటి బయటకు వచ్చింది. కాపులు, దళితులు కలిస్తే రాజ్యాధికారం తప్పకుండా లభిస్తుందని దళిత వర్గానికి చెందిన ఐపిఎస్ అధికారి సునీల్ కుమార్ చేసిన ప్రకటన ఇప్పుడు కొత్త చర్చకు దారితీస్తోందిదళిత మహాసభల కు సంబంధించిన కార్యక్రమం ఒకటి జరిగింది. అందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐపీఎస్ సునీల్ కుమార్ కాపులతో దళితులు చేతులు కలపాలని.. అప్పుడే కాపులకు దూరమైన రాజ్యాధికారం దక్కుతుందని ఆయన వ్యాఖ్యలు చేశారు. పనిలో పనిగా డిప్యూటీ సీఎం



పదవిని జడ శ్రావణ్ కుమార్ లాంటి నేతలు తీసుకోవాలని చెప్పడం ద్వారా అసలు విషయాన్ని చెప్పేసారు. గత కొద్ది రోజులుగా కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు జడ శ్రవణ్ కుమార్. 2024 ఎన్నికలకు ముందు శ్రావణ్ కుమార్ తెలుగుదేశానికి అనుకూలంగా ఉండేవారు. కానీ ఎన్నికల్లో సరైన ప్రాధాన్యం, ఆపై తాను కోరిన వారికి సీట్లు ఇవ్వకపోవడంతో శ్రవణ్ కుమార్ లో మార్పు వచ్చింది. క్రమేపి ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యారు. మరోవైపు సునీల్ కుమార్ సైతం వైసీపీ హయాంలో ఇంటలిజెన్స్ ఐజిగా పనిచేశారు. అప్పట్లో టిడిపి కూటమి నేతలను వేధించారన్న ఆరోపణలు ఉన్నాయి. అదే సునీల్ కుమార్ నోటి నుంచి కాపులు, దళితులు కలవాలన్న కామెంట్ రావడం.. జడ శ్రవణ్ కుమార్ ప్రస్తావన రావడంతో దాని వెనుక వైసీపీ ప్రయోజనాలు ఉన్నాయని అర్థమవుతోంది.కూటమికి అండగా ఉన్నారు కాపులు. గత కొద్ది రోజులుగా కాపు సామాజిక వర్గం విషయంలో కమ్మ సామాజిక వర్గం దాడులకు తెగబడుతోందని వైసీపీ ప్రచారం చేసుకుంటూ వస్తోంది. కాపులకు సంబంధించిన ఏ అంశం బయటకు వచ్చిన దానిని తెర పైకి తెస్తూ రాజకీయ ప్రయోజనాలను దక్కించుకోవాలని ఉబలాటపడుతోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అందుకే ఇప్పుడు దళిత కార్డును ఉపయోగించి%ా% కాపుల్లో చీలిక తెచ్చే ఆలోచనలో ఉన్నట్టు కనిపిస్తోంది. లేకుంటే ఇప్పటివరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దళితులు అండగా ఉంటూ వచ్చారు. వారిలో సైతం మార్పు కనిపిస్తోంది. ఇంకో వైపు చూస్తే కాపులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని నమ్మేస్థితిలో లేరు. అందుకే కూటమితో పాటు జనసేనకు అండగా నిలిచే కాపులను డైవర్ట్ చేస్తే.. మిగతా వర్గాలతో ఈజీగా అధికారంలోకి రావచ్చు అని జగన్ భావిస్తున్నట్లు కనిపిస్తోంది. అయితే కుల సమీకరణలతోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తూ వచ్చింది. టిడిపి హయాంలో ఉన్న కాపు రిజర్వేషన్ ఉద్యమం వైసీపీ రాగానే ఆగిపోయింది. ఇప్పుడు చూస్తుంటే కాపులతో దళితులు చేతులు కలపాలి అన్న డిమాండ్ వచ్చింది. మొత్తానికి అయితే జగన్ గట్టి ప్లానే వేసినట్లు తెలుస్తోంది. మరి అది వర్కౌట్ అవుతుందా? లేదా? చూడాలి.

# కల్తీనెయ్యి... పరకామణి.. నెక్ట్స్ ఎవరంటూ తీవ్ర చర్చ

**తిరుమల, డిసెంబర్ 2, పెన్ పవర్:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి కథ తేల్చే పనికి వేళయింది. కల్తీ నెయ్యి కేసు నిజాలు తేల్చే పనిలో ఉన్న సిట్ ఫైనల్ చార్జ్ షీట్ దాఖలు చేయబోతోంది. ఇప్పటికే 29 మంది నిందితులను కేసులో చేర్చి పలువురిని విచారించిన సిట్ 9 మందిని అరెస్టు చేసింది. మరికొద్ది మందిని నిందితులుగా చేర్చేందుకు మెమోలు దాఖలు చేసింది. అంతేకాకుండా.. గత ప్రభుత్వంలో టీటీడీ చైర్మన్ గా, ఈఓలుగా పనిచేసిన వారిని విచారించింది. డెయిరీ యాజమాన్యాలను, నిందితులను జైలుకు పంపింది. ఇప్పుడు టిటిడి అధికారుల అరెస్టులకు సిద్ధం కావడం.. ఇన్వెస్టిగేషన్ స్పీడ్ అవ్వడంతో.. ఉద్యోగుల్లో భయాందోళనలకు కారణం అయ్యింది. నెక్ట్స్ ఎవరంటూ తీవ్ర చర్చ జరుగుతోంది.దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి కేసు విచారణ తుది దశకు చేరుకుంది. %చీణణదీ% కాఫ్ నివేదిక ఆధారంగా నెయ్యిలో కల్తీని గుర్తించిన టిటిడి శ్రీవారి భక్తులకు అత్యంత ప్రీతి పాత్రమైన లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేశారన్న అభియోగాలు, ఆరోపణల్లో నిజాలు నిగ్గు తేల్చే పనిలో ఇన్వెస్టిగేషన్ కొనసాగిస్తోంది. సీబీఐ నేత ృత్వంలోని 5 మంది సభ్యులతో ప్రత్యేక దర్యాప్తు బ ృందం డిసెంబర్ 15 లోపు ఫైనల్ చార్జ్ షీట్ దాఖలు చేయాలని నిర?యించింది. సిట్‌లో సీబీఐ తరపున మురళి రాంబా కీలకంగా వ్యవహరిస్తుండగా సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో సిట్ పని పూర్తి చేస్తోంది. క్షేత్రస్థాయిలో దర్యాప్తు పూర్తి చేసిన సిట్ అలిపిరిలోని భూదేవి కాంప్లెక్స్ కేంద్రంగా ఏడాదిగా విచారణ చేస్తోంది.ఇందులో భాగంగానే కల్తీ నెయ్యి కేసు దర్యాప్తు తుది దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలోనే టీటీడీ ఉద్యోగుల్లో కల్తీ నెయ్యి కేసు భయం నెలకొంది. కేసులో %ూా%29 గా టీటీడీ ప్రొక్యూర్మెంట్ జీఎం గా పనిచేసిన సుబ్రహ్మణ్యం అరెస్ట్ కావడంతో ఫియర్ పిక్స్ కు చేరుకుంది. ఇప్పటికే నిందితులుగా ఉన్న ఉద్యోగులను కూడా అరెస్టు చేసే అవకాశం ఉందని బావిస్తున్న పరిస్థితి వెంటాడుతోంది. అంతేకాకుండా.. పలువురిని విచారించే అవకాశం కూడా ఉన్నట్లు సమాచారం..సుబ్రహ్మణ్యం రిమాండ్ రిపోర్టులో కల్తీ నెయ్యి సరఫరాపై సంచలన విషయాలు బయటపడ్డాయి. కల్తీ నెయ్యిని స్వఛమైన ఆవు నెయ్యిగా టీటీడీకి సరఫరా జరిగేలా సహకరించింది సుబ్రహ్మణ్యమే నని సిట్ రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. బోలే బాబా డయిరీ నుంచి రూ. లక్షల్లో లంచం, విలువైన కానుకలు సుబ్రహ్మణ్యం అందుకున్నట్లు సిట్ నిర్ధారణకొచ్చింది.బోలే బాబా, వైష?వి డయిరీలను తనిఖీ చేయడానికి వెళ్లిన అధికారులు విలువైన వస్తువులు, నగదు పొందినట్లు రిమాండ్ రిపోర్టులో స్పష్టం చేసింది. కేసులో %ూా%24 గా ఉన్న చిన్నఅప్పన్న కు సహకరించి నెయ్యి సప్లై చేసిన కంపెనీలతో సుబ్రహ్మణ్యంతో పాటు మరికొందరు లాలూచీ పడినట్లు సిట్ గుర్తించింది. మైసూర్ ల్యాబ్ రిపోర్టును దాచి బోలే బాబా డయిరీ కి రెండు దఫాల్లో దాదాపు 1.20 లక్షల కిలోల దాకా నెయ్యి సరఫరాకు ఆర్డర్ల ను ఇవ్వడంలో సుబ్రహ్మణ్యం కీలకపాత్ర పోషించినట్లు సిట్ తెలిపింది. నెయ్యి సరఫరాకు సాంకేతికంగా అర్హత పొందిన సంస్థలకు లబ్ది చేకూర్చేలా టెండర్ల ప్రక్రియను నిర్వహించేలా అప్పటి టిటిడి ప్రొక్యూర్మెంట్ జీఎం సుబ్రహ్మణ్యం ప్రయత్నించినట్లు సిట్ పేర్కొంది.మరోవైపు కల్తీ నెయ్యి కేసు దర్యాప్తును ముగించే దశలో ఉన్న సిట్ టిటిడి మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని హైదరాబాదులో, టీటీడీ మాజీ ఈఓ ధర్మారెడ్డిని తిరుపతిలో రెండు రోజులు పాటు విచారించింది. ఇలా కల్తీ నెయ్యి సరఫరా కేసులో అప్పటి పాలకమండలిని, అధికారులను, నెయ్యి సరఫరా చేసిన సంస్థల ప్రతినిధులను, సహకరించిన వారిని విచారించింది. అయితే టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా కేసులో ఉద్యోగుల పాత్ర కూడా కీలకమని సిట్ విచారణలో తేరడంతో ఇప్పుడు కొందరు ఉద్యోగుల వెన్నులో వణుకు పుట్టిస్తోంది. ఈ నేపథ్యంలోనే %ూా%24 నుంచి %ూా%36 వరకు మరో 12 మంది నిందితులను కేసులో చేర్చేందుకు సిట్ సిద్ధమైంది. ఈ మేరకు నెల్లూరు కోర్టులో మెమో దాఖలు చేసింది.నిందితుల్లో 7 మంది టిటిడి ఉద్యోగులు తోపాటు 5మంది డయిరీ లకు చెందిన వారుగా పేర్కొన్న సిట్ అధికారులు.. 2019 నుంచి టిటిడి ప్రొక్యూర్మెంట్ జనరల్ మేనేజర్ లుగా, వేర్ హౌసింగ్, గోశాల డయిరీ ఉద్యోగులు గా పనిచేసిన వారిని నిందితులుగా తేల్చింది. డెయిరీ శాంపిల్స్ సేకరించి నిపుణుల నివేదిక ఇవ్వాలని 2022 మే నెలలో అప్పటి టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఆదేశించగా ఇదే అదునుగా అక్రమాలు జరిగినట్లు సిట్ భావిస్తోంది.. 2018 నుంచి 2024 వరకు నెయ్యి సరఫరా చేసిన డయిరీ ప్లాంట్ సందర్శించిన నిపుణులు కమిటీ నివేదికను, ల్యాబ్ రిపోర్టులను పక్కన పెట్టి ఇదే అవకాశంగా చేసుకుని కొందరు డయిరీ యాజమాన్యాల నుంచి ముడుపులు, కానుకలను పొందినట్లు సిట్ తేల్చింది. ఇలా కక్కుర్తి పడ్డ వారిలో నిపుణులు, టిటిడి ప్రొక్యూర్మెంట్ జీఎంలు, కొందరు ఉద్యోగులు ఉన్నట్లు సిట్ ఛార్జ్ షీట్ కూడా వేయబోతుండటం సంచలనంగా మారింది

## ప్రతీఒక్కరి ఫోన్లలో సంచార్ సాథీ యాప్

**ముంబై, డిసెంబర్ 2, పెన్ పవర్:**భారత్‌లో సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయి. పోలీసులు ఎంతగా అవగాహన కల్పిస్తున్నా.. కేంద్రం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఇవి తగ్గడం లేదు. దేశవ్యాప్తంగా రోజూ వందలమంది సైబర్ ఫ్రాడ్స్ ఉచ్చులో పడి మోసపోతున్నారు. లక్షల రూపాయల డబ్బులను పోగోట్టుకుంటున్నారు. రోజుకో కొత్త రూపంలో ప్రజలను బుట్టలో వేసుకుని చాలా స్మార్ట్‌గా మోసానికి పాల్పడుతున్నారు సైబల్ క్రిమినల్స్. మెట్రో సిటీలలో ఇలాంటి మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. సైబర్ క్రైమ్ పోలీసులు నేరగాళ్లను పట్టుకుని కొంతమందికి డబ్బులు తిరిగివచ్చేలా చేస్తుండగా..నిందితులను గుర్తించలేక మరికొంతమందికి తిరిగి రావడం లేదు. దేశంలో ఇలాంటి పరిస్థితులే నెలకొనగా.. దీనికి చెక్ పెట్టేందుకు కేంద్రం కొత్త ఆలోచన కనిపెట్టింది.ఇకపై కొత్త మొబైల్ ఫోన్లలో డిఫాల్ట్‌గా కేంద్ర ప్రభుత్వ 'సంచార్ సాథీ' యాప్ తప్పనిసరిగా ఉండేలా చేయాలని స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థలతో పాటు టెలికాం కంపెనీలకు టెలికాం మంత్రిత్వశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే తయారై మార్కెట్లోకి లాంచ్ కానున్న ఫోన్లలో కూడా డీఫాల్ట్‌గా యాప్ రావాలని, అది డిలీట్ చేయడానికి వీలుకాకుండా ఉండాలని సూచించింది. ఈ మేరకు యాప్ ఇన్‌స్టలేషన్ కోసం టెలికాం, మొబైల్ తయారీ కంపెనీలకు 90 రోజుల గడుపు ఇచ్చింది. అయితే థర్డ్ పార్టీ యాప్‌లను ముందుగా ఇన్‌స్టాల్ చేయడానికి ఎప్పటినుంచో యాపిల్ వ్యతిరేకత చూపిస్తోంది. దీంతో కేంద్ర కొత్త నిర?యాన్ని యాపిల్ వ్యతిరేకించే అవకాశముందని తెలుస్తోంది. యాపిల్ ఒప్పుకోకపోతే కేంద్రం ఎలా స్పందిస్తుందనేది చర్చనీయాంశంగా మారింది.సైబర్ నేరాలు, ఫోన్ల చోరీకి అడ్డుకట్ట వేసేందుకు ఈ ఏడాది జనవరిలో కేంద్రం సంచార్ సాథీ యాప్‌ను ప్రవేశపెట్టింది. మొబైల్ చోరీకి గురైతే ఇందులోకి వెళ్లి ఫిర్యాదు చేయొచ్చు. ఐఎంఈఐ నెంబర్ ఆధారంగా పోగొట్టుకున్న పనిచేయకుండా బ్లాక్ చేయడం, ఐఎంఈఐని వెరిఫై చేసుకోవడం, ఫోన్ పోతే ఫిర్యాదు చేయడం. మీ పేరుపై ఎన్ని సిమ్ కార్డులు ఉన్నాయే తెలుసుకోవడం వంటి ఫీచర్లు ఉన్నాయి. ఈ పోర్టల్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా చోరీకి గురైన 7 లక్షల మంది ఫోన్లను కేంద్రం గుర్తించింది. ఇక ఐఎంఈఐ నెంబర్ల ట్యాపరింగ్‌కు పాల్పడుతున్న ఘటనలు కూడా ఎక్కువైపోయాయి. వీటన్నింటికి చెక్ పెట్టేందుకు ప్రతీ ఫోన్‌లో సంచార్ సాథీ యాప్ ఉండాలని కేంద్రం భావిస్తోంది.

## ఇద్దరు వన్యప్రాణుల వేటగాళ్లు అరెస్ట్...రిమాండ్

**సత్తుపల్లి: పెన్ పవర్:**సత్తుపల్లి అడవి ప్రాంతంలో వన్యప్రాణాలను వేటగాళ్లు వేటాడుతూ అక్రమ వేట కొనసాగిస్తుండటంతో డీఎఫ్వో సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఏసీఎఫ్ మంజుల, నేత ృత్వంలో జిల్లా టాస్క్ ఫోర్స్ మరియు సత్తుపల్లి అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా ప్రత్యేక దాడి నిర్వహించి విచారణ చేపట్టారు.. టాస్క్ ఫోర్స్ వారి ఆధ్వర్యంలో విచారణను వేగవంతం చేసి వేటగాళ్లు వేటాడిన ప్రదేశాలను క్షుణ?ంగా పరిశీలించి అక్రమ వేటకు సంబంధించిన ఆధారాలను పొంది నేరస్థలను గుర్తించి అరెస్టు చేసి %ు+% ఫారెస్ట్ యాక్ట్%--%1967, వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్%--%1972లోని సంబంధిత విభాగాల కింద వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి %ఆ% ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, సత్తుపల్లి ఆదేశాల మేరకు నిందితులను రిమాండ్కు తరలించారు.

## ట్రావెల్స్ బస్సు బోల్తా


## ఓ మహిళ మృతి, 10మందికి పైగా గాయాలు

**తిరుపతి: పెన్ పవర్:**ట్రావెల్స్ బస్సు బోల్తా పడి ఒక మహిళ మ ృతి చెందింది. పదిమందికి గాయాలయ్యాయి. ఆంధ్ర- కరా?టక బార్డర్ లోని శ్రీనివాసపురం తాలూకా రాయల్పాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని మంచినీళ్ల కోట్ వద్ద ఘటన జరిగింది. కడప నుండి బెంగళూరుకు వెళుతున్న హరిత ట్రావెల్స్ బస్సు డివైడర్ను ఢీకొని బోల్తా పడింది. ప్రొద్దుటూరు కు చెందిన అనిత (58) మ ృతి చెందింది. పలువురి పరిస్థితి ఆందోళన కరంగా ఉండడంతో వివిధ ఆస్పత్రులకు తరలించారు,. గాయపడ్డ వారు కడప, రాయచోటి, బెంగుళూరుకు చెందినవారు ఉన్నట్లు సమాచారం. మంగళవారం వేకువ జామున 3 గంటల ప్రాంతంలోజరిగిన ఘటన. తీవ్రంగా గాయపడ్డ పలువురిలో నలుగురిని మదనపల్లె జిల్లా అస్పత్రికి తరలించారు. ప్రమాద ఘటనపై రాయల్పాడు పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

## బేకరీలో అగ్ని ప్రమాదం

**నర్సీపట్నం: పెన్ పవర్:**నర్సీపట్నం మున్సిపాలిటీ శారదా నగర్ లో గల బేకరీలో మంగళవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు ఫైర్ సిబ్బంది కి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగినట్టు సమాచారం..బేకరీ పూర్తిగా దగ్ధం కావడంతో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామాల్లో మారుతున్న లెక్కలు




**హైదరాబాద్, డిసెంబర్ 2, పెన్ పవర్:**గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగానే మండల వ్యాప్తంగా రాజకీయాలు హాట్ హాట్ గా మారాయి. మండలంలో రెండో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. అయితే సర్పంచ్, వార్డ్ సభ్యులుగా పోటీచేసేందుకు ఆసక్తి చూపుతున్న ఆశావహులు ఇప్పటికే రంగంలోకి దూకేశారు. గ్రామాలలో ఏ కోణంలో చూసిన రాజకీయ సమావేశాలు, చర్చలు, లెక్కలు, పంచాయతీ ఎన్నికల జోరు స్పష్టంగా కనిపిస్తున్నది.రాబోయేఎన్నికల్లో అధికార పార్టీ సపోర్టు దక్కించుకోవడం గెలుపునకు కీలకమని భావిస్తున్న ఆశావహులు బడా నాయకుల తలుపులు తడుతున్నారు. ఒక్కో పార్టీలో ఐదునుంచి ఆరుమంది. పోటీ పడుతుండడంతో స్థానికనాయకులు సుక్క ముక్క ఏర్పాటు చేస్తూ అనుచరులను కాపాడుకునే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. ఎవరికి టికెట్ ఇవ్వాలి? ఎలా ఇవ్వాలనే సందిగ్ధంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేఇద్దరూ పార్టీ క్యాడర్ దెబ్బతినకుండా అభ్యర్థిని ఎంపిక చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. అధికార పార్టీ నుండి టిక్కెట్ ఖరారు చేసే ప్రయత్నంలో ఉంది. కానీ పార్టీ కోసం కష్టపడ్డ వారికి టికెట్ అనే సీఎం మాటలే గ్రామాలలో చర్చ నీయంశ%శీ%గా మారాయి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన సాధ్యం కాకపోవడంతో పాత విధానానికే తిరిగింది. దీంతో పలు గ్రామాలలో రిజర్వేషన్లు తారు మారయ్యాయి.సామాజిక కార్యక్రమాల పేరుతో ఇప్పటికే లక్షలు ఖర్చు చేసిన రిజర్వేషన్ మారకపోవడంతో ఆశావహులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రిజర్వేషన్ ఏమవుతుందో అన్న ఉత్కంఠ నెలల పాటు కొనసాగి. చివరకుమారిపోవడంతో చాలామంది తలలు పట్టుకునే పరిస్థితి నెలకొంది.సర్పంచ్ ఓటర్ డ్రాఫ్ట్ సిద్ధం కావడంతో గ్రామాలలో ఎన్నికల చర్చలు భగ్గుమంటున్నాయి. ఎక్కడ ఏ ఫంక్షన్ జరిగిన ఆశావహుల హాజరు తప్పనిసరి.మాట్లాడితే గ్రామాభివ ృద్ధి, చేతులు కలిపితే మేమున్నాము అన్న సందేశం ఇదే ప్రస్తుతం స్థానిక రాజకీయాల ద ృశ్యం. ఎవరి బలంఎంత? అనుచరులు ఎంత? గ్రామంలో మద్దతు ఎలా? అన్నదానిపై రోజంతా లెక్కలువేసుకుంటున్నారుదీరికాలంగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులు, ఇటీవల అధికార పార్టీలో చేరి శ్రమించిన నాయకులు ఇలా ఈ రెండు వర్గాల మధ్య పోటీ మండలంలో చెలరేగుతుంది. లోకల్ నాయకుల సపోర్ట్‌కోసం ఎమ్మెల్యే చుట్టూ తిరుగుతూ ఆశావహులు నిత్యం క్యాంప్ చేస్తున్నారు. ఎమ్మెల్యే ఆశీస్సులు ఉంటే గెలుపు ఖాయం అన్న నమ్మకంతో ప్రతి అభ్యర్థి అండ కోసం పరుగులు పెడుతున్నారుఅధికారంలో లేకపోయినాబి ఆర్ ఎస్ పంచాయతీ ఎన్నికల యుద్ధరంగంలోకి దిగింది. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ స్వయంగా గ్రామాలలో పర్యటిస్తూ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. అధికార పార్టీపథకాల లబ్ధిదారుల ఎంపికలో అసంత ృప్తి నెలకొనడంతో కొందరు కార్యకర్తలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని చర్చ జరుగుతున్నది. ఈ పరిస్థితిని ప్రతిపక్షం క్యాచ్ చేసుకునే అవకాశం కనిపిస్తుంది.ఎమ్మెల్యేప్రయారిటీ, రిజర్వేషన్ గందరగోళం,ఆశావహుల హడావుడి, గ్రామాలలో రోజురోజుకు పెరుగుతున్న రాజకీయ వేడి, ఇవన్నీ కలగలిపి పంచాయతీ ఎన్నికలు మండలంలో హెూరాహెూరీగా సాగను న్నాయని సంకేతాలు కనిపిస్తున్నాయి. పార్టీల మధ్య కాదు.. పార్టీ లోపల కూడా నువ్వా.. నేనా? అన్న టఫ్ ఫైట్ తప్పదని రాజకీయ వర్గాల అంచనా వేస్తున్నారు.

## బీజేపీ గూటికి విడుదల రజనీ...



**గుంటూరు, డిసెంబర్ 2, పెన్ పవర్:** చిలుకలూరిపేట వైసీపీ ఇంచార్జ్, మాజీ మంత్రి విడదల రజనీ వైసీపీకి గుడ్ బై చెప్పాలని నిర?యించుకున్నారని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ఒకటి, రెండు రోజుల్లో దీనిపై అధికారిక ప్రకటన చేస్తారని అంటున్నారు. అయితే ఆమె ఏ పార్టీలో చేరుతారన్నదానిపై క్లారిటీ లేదు. గతంలో హడావుడి చేసే ఆమె ఇటీవల రాజకీయంగా సైలెంట్ గా ఉన్నారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. విడదల రజనీ గత ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నుంచి పోటీ చేసి యాభై వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. అక్కడ అయితే గెలవడం కష్టమని 2019లో తాను పోటీ చేసి గెలిచిన చిలుకలూరిపేట నియోజకవర్గానికే మళ్లీ వచ్చారు. అక్కడ ఏడాదిగా పార్టీ కార్యక్రమాలు చేపడుతున్నారు. కానీ ఇటీవల పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి .. గుంటూరు జిల్లాలో ఇంచార్జులను మార్చాని నిర?యించుకున్నారు. రేపల్లెలో పార్టీ నేతలు ఎవరూ బలంగా లేకపోవడం, సామాజిక సమీకరణాలతో విడదల రజనీని అక్కడ పని చేసుకోవాలని సూచించారు. విడుదల రజనీ భర్త కాపు సామాజికవర్గం, ఆమె ముదిరాజ్ వర్గానికి చెందిన వారు. ఈ కారణంగా రేపల్లెలో అయితే సామాజికపరంగా కలసి వస్తుందని అక్కడకు వెళ్లి పని చేసుకోవాలని సూచించారు. రేపల్లె వైసీపీ నేత మోపిదేవి వెంకటరమణారావు టీడీపీలో చేరిపోయారు. రాజ్యసభ సభ్యత్వాన్ని కూడా వదులుకున్నారు. ఆయన మళ్లీ వైసీపీలోకి వచ్చే అవకాశం లేదు. అలాగే గత ఎన్నికల్లో వైసీపీ త రపున పోటీ చేసిన మాజీ మంత్రి ఈపూరి సీతారావమ్మ కుమారుడు ఈపూరి గణేష్ సమర్థంగా పని చేయడం లేదని ఆయన వల్ల కాదని వైసీపీ అధినాయకత్వం క్లారిటీకి వచ్చింది. అందుకే మార్చాలని నిర?యించుకుంది.కానీ టీడీపీకి కంచుకోట లాంటి రేపల్లే నియోజవకర్గానికి వెళ్లి తాను మరోసారి రాజకీయంగా బలవడానికి సిద్ధంగా లేనని విడదల రజనీ చెబుతున్నట్లుగా తెలుస్తోంది. చిలుకలూరిపేట నియోజవకర్గంలోనే ఇంచార్జ్ గా కొనసాగిస్తే తాను పార్టీలో ఉంటానని మరోసారి మార్చాలని అనుకుంటే తాను పార్టీ మారిపోతానని ఆమె పార్టీ ముఖ్యులకు సంకేతాలు పంపారు. అయితే పార్టీ నుంచి ఆమెకు ఇంకా సానుకూల స్పందన లేదు. అందుకే ఆమె పార్టీ మారిపోతారన్న లీకులు వస్తున్నాయని చెబుతున్నారు. ఒక వేళ జగన్.. మనసు మార్చుకుని చిలుకలూరిపేట ఇంచార్జ్ గానే కొనసాగాలని ఆఫర్ ఇస్తే.. విడదల రజనీ పార్టీ మారే అవకాశాలు లేవని చెబుతున్నారు. జనసేన, బీజేపీతో .. విడదల రజనీ వర్గీయులు ఇప్పటికే సంప్రదింపులు జరిపినట్లుగా తెలుస్తోంది.

## పార్లమెంట్ లో రామ్మోహననాయుడు వర్సెస్ మిధున్ రెడ్డి

**విజయవాడ, డిసెంబర్ 2, పెన్ పవర్:** అధికారంలో ఉంటే ఏది పడితే అది మాట్లాడితే చెల్లుబాటు అవుతుంది. కానీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అదే రివర్స్ అవుతుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డికిఅటువంటి పరిస్థితి ఎదురయింది. ఈరోజు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం అయ్యాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి ఏపీలో జరుగుతున్న పరిణామాలపై మాట్లాడారు. తన సొంత నియోజకవర్గంలో తనకు ఎదురైన పరిణామాలను వివరించారు. ఏపీలో ప్రజాస్వామ్యం లేదని.. ప్రత్యర్థులపై కేసులు, అరెస్టులు కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో కేంద్రమంత్రికి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీటైన సమాధానం చెప్పారు. జగన్మోహన్ రెడ్డి వైఖరి పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఒక్క మాటలో చెప్పాలంటే రామ్మోహన్ నాయుడు ఒక్కసారిగా విరుచుకు పడుతుంటే పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి సైలెంట్ కావాల్సి వచ్చింది. అయితే ఇదే మిధున్ రెడ్డి ఓ ఐదేళ్ల కిందట రామ్మోహన్ నాయుడు విషయంలో వ్యవహరించిన తీరు ఇప్పుడు చర్చకు వస్తోంది. నిండు సభలో సాటి తెలుగు ఎంపీ అని చూడకుండా.. కూర్చోరా భాయ్ నువ్వు మాట్లాడింది చాలు అంటూ ఎగతాళి చేస్తూ మాట్లాడారు. సీన్ కట్ చేస్తే సరిగ్గా ఐదేళ్ల తర్వాత చిన్న వయసులో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా రామ్మోహన్ నాయుడు ఉండగా%ా% అప్పటికి ఇప్పటికీ అదే ఎంపి స్థానంలో ఉన్నారు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి.ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది. సార్వత్రిక ఎన్నికల్లో సైతం ఆ పార్టీ జైత్రయాత్ర కొనసాగింది. 25 పార్లమెంట్ స్థానాలకు గాను 22 చోట్ల గెలిచింది ఆ పార్టీ. తెలుగుదేశం పార్టీ కేవలం మూడు స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. శ్రీకాకుళం నుంచి కింజరాపు రామ్మోహన్ నాయుడు, గుంటూరు నుంచి గల్లా జయదేవ్, విజయవాడ నుంచి కేశినేని నాని మాత్రమే తెలుగుదేశం పార్టీ తరఫున గెలిచారు. అయితే సభలో ముగ్గురు టిడిపి ఎంపీలు ఉన్న గట్టిగానే వాయిస్ వినిపించేవారు. ముఖ్యంగా శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రత్యేక వాగ్దాటితో పార్లమెంటులో గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన మాట్లాడుతున్నంత సేపు అధికారపక్షం తో పాటు విపక్షాలు సైతం ఆసక్తిగా గమనించేవి. చివరకు ప్రధాని నరేంద్ర మోడీ సైతం ఆశ్చర్యంగా చూసేవారు. ఒక విధంగా చెప్పాలంటే రామ్మోహన్ నాయుడు పనితీరును గుర్తించి చిన్న వయసులోనే పౌర విమానయాన లాంటి పెద్ద శాఖను అప్పగించారు. ఒక విధంగా చెప్పాలంటే రామ్మోహన్ నాయుడు గుర్తింపు వెనుక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రచ్చగొట్టే ధోరణి ఉంది. ఏపీలో ప్రభుత్వ వైఫల్యాలను ఐదేళ్ల కాలంలో బాగానే ఎండగట్టారు రామ్మోహన్ నాయుడు.రామ్మోహన్ నాయుడు మూడుసార్లు ఎంపీగా గెలిచారు. అదే సమయంలో పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి సైతం రాజంపేట నుంచి వరుసగా హ్యాట్రిక్ విజయం సాధించారు. అయితే రామ్మోహన్ నాయుడుకు క్లీన్ ఇమేజ్ ఉంది. ఆయనను ఓడించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేయని ప్రయత్నం అంటూ లేదు. అయితే రామ్మోహన్ నాయుడు ఇప్పుడు కేంద్రమంత్రిగా ఉన్నారు. ఈరోజు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం అయ్యాయి. పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అయితే ఏపీలో అరాచకాలు చోటు చేసుకుంటున్నాయని చెప్పగా.. సభలో ఉన్న పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గట్టిగానే బదులు ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి ఆస్తులు, వివాదాలు, కేసులు, పాలన, ప్రత్యర్థులను వెంటాడిన తీరు, ఏపీ ఏ విధంగా నష్టపోయింది అనే అంశాలను గుక్క తిప్పుకోకుండా చెప్పగలిగారు రామ్మోహన్ నాయుడు. దీంతో పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి మౌనంగా ఉండి పోవాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి రామ్మోహన్ నాయుడు విషయంలో గతంలో వ్యవహరించిన వీడియోను ఎక్కువ మంది వైరల్ చేస్తున్నారు. నాటి మిధున్ రెడ్డి ప్రవర్తనకు ఇప్పుడు దీటైన సమాధానం చెప్పారంటూ రామ్మోహన్ నాయుడుకు అభినందనలు వెలువెత్తుతున్నాయి.

## బంగారం ధరలకు రెక్కలు

**ముంబై, డిసెంబర్ 2, పెన్ పవర్:** బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. ధరలకు ఎక్కడా బ్రేక్ అనేది పడటం లేదు. రోజూ ఎంతకొంత పెరుగుతూనే సరికొత్త రికార్డులు నమోదు చేస్తున్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక పరిణామాలతో రేట్లు పెరుగుతూ గోల్డ్ ప్రియులను షాక్‌కు గురి చేస్తున్నాయి. బంగారంతో పాటు వెండి ధరలు కూడా అదే స్థాయిలో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం దాదాపు తులం బంగారం లక్షన్నరకు చేరుకోగా.. సామాన్య, మధ్యతరగతి జనం షాపుల వద్దకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. దీంతో పెళ్లిళ్ల సీజన్ల సమయంలో కూడా బంగారం షాపులు వెలవెలపోయి దర్శనమిస్తున్నాయి. కస్టమర్లు రాకపోవడంతో బంగారం షాపులకు కూడా డిమాండ్ ఉండటం లేదనే చెప్పుకోవాలి.ఈ క్రమంలో బంగారం ధరలపై మరో షాకింగ్ న్యూస్ వచ్చింది. మరికొన్ని వారాల్లో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆరు నుంచి ఏడు వారాల తర్వాత బంగారం ధరలు మరింత చేయనున్నాయని బిజినెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గత వారం బంగారం ధరలు 3 శాతం పెరిగాయి. ఈ వారం సరికొత్త రికార్డును స ృష్టించే అవకాశముందని చెబుతున్నారు. పది గ్రాములకు రూ.5 వేల వరకు పెరగొచ్చనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి. ఇండియాలో పెళ్లిళ్ల సీజన్‌తో పాటు %ఖూ% సెంట్రల్ బ్యాంక్ త్వరలో వడ్డీ రేటును తగ్గించే అవకాశముంది. ఇక రష్యా, నాటో, ఉక్రెయిన్ మధ్య వివాదం ముదురుతోంది. ఈ కారణాలు బంగారం ధరల పెరుగుదలకు దారితీయవచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి.ఈ సంవత్సరంలో బంగారం ధరలు 60 శాతం పెరిగాయి. అక్టోబర్ 17న దేశ ఫ్యూచర్స్ మార్కెట్లో బంగారం ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంది.ఈ వారంలో మరింత గరిష్ట స్థాయికి చేరుకునే ఛాన్స్ ఉందని బిజినెస్ వర్గాలు అంచనా కడుతున్నాయి. ఒకవేళ ఇదే జరిగితే బంగారం ప్రియులకు షాక్‌గా చెప్పుకోవచ్చు.

# వైకుంఠ దర్శనానికి 24 లక్షల మంది దరఖాస్తులు


**తిరుమల, డిసెంబర్ 2, పెన్ పవర్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు కొలువైన తిరుమలలో డిసెంబర్ 30వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకూ వైకుంఠ ద్వార దర్శనాలు కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ద్వార దర్శనాలకు సంబంధించిన టోకెన్లను ఈ డిప్ ద్వారా కేటాయిస్తున్నారు. మొదటి మూడు రోజుల టోకెన్లను ఈ డిప్ విధానంలో కేటాయిస్తారు. ఈ డిప్ రిజిస్ట్రేషన్ కోసం భారీ స్పందన వచ్చింది. ఏకంగా 24 లక్షల మంది వైకుంఠ ద్వార దర్శనాలకు నమోదు చేసుకున్నారు.తిరుమల వైకుంఠ ద్వార దర్శనాల కోసం భారీగా డిమాండ్ వచ్చింది. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని డిసెంబర్ 30వ తేదీ నుంచి పది రోజుల పాటు తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలను కల్పిస్తున్న సంగతి తెలిసిందే. అయితే భక్తుల డిమాండ్‌ను ద ృష్టిలో పెట్టుకుని మొదటి మూడు రోజులకు సంబంధించిన వైకుంఠ ద్వార దర్శనం టోకెన్లను తిరుమల తిరుపతి దేవస్థానం ఈ డిప్ ద్వారా కేటాయించనుంది. ఇందుకోసం రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించగా.. ఈ-డిప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ గడువు సోమవారం సాయంత్రంతో ముగిసింది. డిసెంబర్ 30,31, జనవరి ఒకటో తేదీకి సంబంధించి మొత్తం లక్షా 80 వేల వైకుంఠ ద్వార దర్శనం టోకెన్లు అందుబాటులో ఉన్నాయి.అయితే1.80 లక్షల టోకెన్ల కోసం ఏకంగా 24 లక్షల మందికిపైగా భక్తులు ఈ-డిప్ ద్వారా తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ విషయాన్ని టీటీడీ ప్రకటించింది. డిసెంబర్ 30 వైకుంఠ ఏకాదశి పర్వదినం కావటం.. ఆ మరుసటి రోజైన డిసెంబర్ 31 ద్వాదశి, జనవరి 1 నూతన సంవత్సరం కావటంతో భక్తులు భారీగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ మూడు రోజులకు గానూ 9.6 లక్షల రిజిస్ట్రేషన్ల ద్వారా 24,05,237 మంది భక్తులు వైకుంఠ ద్వార దర్శనాల కోసం తమ పేర్లు నమోదు చేసుకున్నట్లు టీటీడీ తెలిపింది. ఈ డిప్ లాటరీని డిసెంబరు 2న తీయనున్నారు. ఇందులో ఎంపికైన



భక్తులకు టీటీడీ టోకెన్లు కేటాయించనుంది.మొదటి మూడు రోజుల తర్వాత మిగిలిన ఏడు రోజులు శ్రీవారి భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. అలాగే 300 రూపాయల దర్శనం టోకెన్లు రోజుకు 15 వేల చొప్పున జారీ చేయనున్నారు. శ్రీవాణి టికెట్లను కూడా రోజుకు వేయి చొప్పున కేటాయిస్తారు. డిసెంబర్ ఐదో తేదీన వీటిని ప్రత్యేకంగా టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. అలాగే తిరుపతి స్థానికులకు కూడా శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాల అవకాశం కల్పిస్తున్నారు. జనవరి 6, 7,8వ తేదీలలో ఆఖరి మూడు రోజులు రోజుకు 5వేల టోకెన్లు చొప్పున స్థానికులకు కేటాయిస్తారు. ఈ టికెట్లను డిసెంబర్ 10న విడుదల చేస్తారు. వైకుంఠ ద్వారా దర్శనాల నేపథ్యంలో ప్రోటాకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది.మరోవైపు తిరుమల తరహాలోనే టీటీడీ పరిధిలోని ఇతర ఆలయాలలోనూ భక్తులకు నిత్యాన్నదానం అమలు చేయనున్నారు. భక్తులకు అన్నప్రసాదాలను రుచిగా, శుచిగా, నాణ్యంగా అందించాలని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం అధికారులతో సమీక్షించిన టీటీడీ ఈవో.. పలు అంశాలపై చర్చించారు. టీటీడీ ఆలయాలలో అన్నప్రసాదాల పంపిణీ నేపథ్యంలో.. అన్నప్రసాదాల తయారు చేసే పోటు సిబ్బందికి శిక్షణ ఇప్పించాలని అధికారులకు సూచించారు. టీటీడీ ఆలయాలలో ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న అన్నప్రసాదాల వివరాలతో రోజువారీ నివేదిక రూపొందించాలన్నారు. టీటీడీలోఅన్య మతస్తులు ఉంటే వారిని గుర్తించాలని.. ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై నివేదిక తయారు చేయాలని టీటీడీ ఈవో అధికారులను ఆదేశించారు.

# విశాఖపట్నంలో కొత్తగా నాలుగు రోడ్లు.. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు దూసుకెళ్లొచ్చు..

**విశాఖపట్టణం, డిసెంబర్ 2, పెన్ పవర్:** విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే ఏడు కీలక రహదారులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని వీఎంఆర్‌డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక ద ృష్టి సారించడంతో, ఈ ప్రాజెక్టులను త్వరగా అందుబాటులోకి తేవడమే లక్ష్యమన్నారు. అటవీ భూముల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. టీడీఆర్‌ల ప్రక్రియను వేగవంతం చేస్తూ, విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రణాళికలు సిద్ధం చేసింది.భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చేలోపే.. ఈ రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నామన్నారు. నేరెళ్లవలస-తాళ్లవలస, వేపగుంట-పినగాడి, అడవివరం-శొంఠ్యాం, బోయపాలెం-కాపులుప్పాడ రోడ్లను త్వరగా పూర్తి చేయాలని విమానాశ్రయ అధికారులు సూచించారని పేపర్కొన్నారు. అడవివరం-శొంఠ్యాం రోడ్డు నిర్మాణంలో అటవీశాఖకు చెందిన భూములున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి కలెక్టర్‌తో సంప్రదింపులు జరుపుతారు. గుత్తేదారులకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోకపోతే, జరిమానా విధించేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి రోడ్డు పనులను పర్యవేక్షించడానికి ఒక ఏఈని బాధ్యుడిగా నియమిస్తారు. టీడీఆర్‌లను అందించే ప్రక్రియను వేగవంతం చేయడానికి ఒక ప్రత్యేక బ ృందం పనిచేస్తుంది.విశాఖపట్నం చుట్టుపక్కల 8 జిల్లాలను అభివ ృద్ధి చేయడానికి విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రణాళికలు సిద్ధం చేసింది. వీఎంఆర్‌డీఏ కమిషనర్ ఈ అథారిటీకి డిప్యూటీ సీఈవోగా వ్యవహరిస్తారు. వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలోనే ఈ అభివ ృద్ధి ప్రణాళికలు అమలు చేస్తా. కేంద్రం నుంచి వచ్చే నిధులతో అనేక ప్రాజెక్టులు ప్రారంభించనున్నారు. ఈ అభివ ృద్ధిలో భాగంగా, ఎంఐజీ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర?యించారు. డబ్బులు చెల్లించిన 48 గంటల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి చేసి, ప్లాట్‌ను అప్పగించేలా చర్యలు తీసుకుంటారు. ఇందుకోసం తాత్కాలికంగా వీఎంఆర్‌డీఏలో రిజిస్ట్రేషన్ డెస్క్‌ను ఏర్పాటు చేయనున్నారు.సవరించిన మాస్టర్‌ప్లాన్ తుది దశకు చేరుకుంది. ఇప్పటికే 3,500 అభ్యర్థనలపై నిర?యాలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిర?యాలను వచ్చే నెల మొదటి వారంలో సాంకేతిక కమిటీకి అందజేస్తారు. ఆ కమిటీ పరిశీలించి, ఆమోదించిన వాటిపై మళ్లీ ప్రజల నుంచి అభ్యర్థనలు స్వీకరిస్తారు. అలాగే, ఈ నెల 29న జరిగే బోర్డు సమావేశంలో కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులపై చర్చించి నిర?యాలు తీసుకుంటారు. ఈ ప్రాజెక్టులలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల భాగస్వామ్యంతో (పీపీపీ) చేపట్టేవి కూడా ఉన్నాయి. భోగాపురం ఎయిర్‌పోర్ట్ వచ్చే ఏడాదికి



అందుబాటులోకి వస్తుందని చెబుతున్నారు. ఆలోగా విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే రహదారుల్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఆ దిశగా అధికారులు అడుగులు వేస్తున్నారు.

**డబుల్ డెక్కర్ బస్సులు**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నం వచ్చే పర్యాటకులు, అతిథుల కోసం కీలక నిర?యం తీసుకుంది. ప్రస్తుతం ఆర్కేబీచ్ నుంచి తొట్లకొండ వరకు నడుస్తున్న ఈ డబుల్‌డెక్కర్ బస్సులను సింహాచలం వైపు నడిపేందుకు అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ మార్పు వెనుక ప్రధాన కారణం, ప్రస్తుతం ఉన్న మార్గంలో బస్సులకు ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవడమే. పర్యాటకులను ఎక్కువగా ఆకట్టుకుని, బస్సుల వినియోగాన్ని, తద్వారా ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నారు. ఈ కొత్త మార్పులో భాగంగా, అధికారులు శనివారం ఒక ట్రయల్‌రన్‌ను విజయవంతంగా నిర్వహించారు.విశాఖ వ్యాలీ మార్గం గుండా జాతీయ రహదారిపై హనుమంతువాక, అడవివరం ప్రాంతాల మీదుగా సింహాచలం వరకు ప్రయాణించి, తిరిగి బీచ్‌రోడ్డుకు చేరుకుంది. ఈ విషయాన్ని సిబ్బంది తెలిపారు. నెల రోజుల క్రితం, ఓపెన్‌టాప్ డబుల్‌డెక్కర్ బస్సును అందుబాటులోకి తెచ్చినప్పుడే, ఈ రెండు బస్సులను ఆర్కేబీచ్, తొట్లకొండ ప్రదేశాల నుంచి బీచ్‌రోడ్డు మీదుగా సింహాచలం వరకు నడిపే ఆలోచన ఉందని అధికారులు అప్పట్లోనే తెలిపారు. ఇప్పుడు ఆ ఆలోచనను కార్యరూపంలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. త్వరలోనే దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నంలో పర్యాటకులకు కొత్త అనుభూతిని అందించేందుకు ప్రభుత్వం 'హాఫ్ ఆన్ హాఫ్ ఆఫ్' పేరుతో రెండు డబుల్ డెక్కర్ బస్సులను ప్రవేశపెట్టింది. ఆగస్టులో ప్రారంభమైన ఈ బస్సులు ఆర్కే బీచ్ నుండి తొట్లకొండ వరకు నడుస్తున్నాయి. ఈ బస్సులో మొత్తం 11 స్టాపులలో ఆగుతూ పర్యాటక ప్రదేశాలను చూసే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. ఎత్తైన డబుల్ డెక్కర్ బస్సు పైనుండి నగరాన్ని, సముద్రాన్ని వీక్షించడం ఒక అదుతేమైన అనుభూతినిస్తుంది.విశాఖపట్నంలో డబుల్ డెక్కర్ బస్సుల్లో పెద్దలకు రూ.250, పిల్లలకు రూ.100 టికెట్ ధరతో (జీఎస్టీ అదనం). ఈ బస్సుల ద్వారా రోజుకు రూ.10వేల నుంచి రూ.15వేల వరకు ఆదాయం వస్తోందని చెబుతున్నారు. ప్రారంభంలో రోజుకు రూ.2వేల నుంచి రూ.3వేల ఆదాయం మాత్రమే వచ్చేది.. తర్వాత పర్యాటకుల ఆదరణ పెరిగింది. ఈ డబుల్ డెక్కర్ బస్సులు విశాఖలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలైన ఆర్‌కే బీచ్, టీయూ 142, కురుసురా మ్యూజియం, కైలాసగిరి, విశాఖ మ్యూజియం, ఇస్కాన్ టెంపుల్, రుషికొండ వేంకటేశ్వరస్వామి దేవాలయం, తెన్నేటి పార్కు, తొట్లకొండ మార్గంలో ప్రయాణిస్తాయి. కొన్ని సంస్థలు ఉదయం నుంచి సాయంత్రం వరకు బస్సులను మొత్తంగా బుక్ చేసుకుంటున్నాయి. మొత్తం మీద విశాఖపట్నంలో నడుస్తున్న డబుల్ డెక్కర్ బస్సుల్ని సింహాచలం వరకు పొడిగించే దిశగా అధికారులు అడుగులు వేస్తున్నారు.

# చంద్రబాబుపై కేసులు క్లోజ్

**విజయవాడ, డిసెంబర్ 2, పెన్ పవర్:** వైఎస్ జగన్ హయాంలో చంద్రబాబుపై పెట్టిన మరో కేసు కోర్టులో తెలిపింది. లిక్కర్ పాలసీ అక్రమాల కేసులో దర్యాప్తు పూర్తయినట్లుగా సీఐడీ కోర్టుకు తెలిపింది. అక్రమాలు జరిగినట్లుగా ఆధారాలేమీ లేకపోవడంతో కేసును క్లోజ్ చేస్తూ కోర్టు నిర?యం తీసుకుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో 2023 అక్టోబర్ 30న ఎక్సైజ్ పాలసీలో అక్రమాలు జరిగాయని సీఐడీ కేసు నమోదు చేసింది. 2014-19 మధ్య ఎక్సైజ్ పాలసీలో అక్రమాలు, డిస్టిలరీలకు అర్హత లేకపోయినా లైసెన్సులు ఇవ్వడం, కొంతమంది సప్లయర్లకు ప్రయోజనాలు కల్పించారని కేసులు నమోదు చేశారు. సీఎంగా ఉన్న సమయంలో మద్యం తయారీ కంపెనీలకు అనుమతుల విషయంలో చంద్రబాబు అక్రమాలకు పాల్పడ్డారని సీఐడీ అభియోగాలు మోపింది. పీసీ యాక్ట్ తో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసింది. కొన్ని మద్యం తయారీ సంస్థలకు ప్రయోజనం చేకూరేలా చంద్రబాబు సర్కార్ వ్యవహరించిందని ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ మేరకు ఏపీ బేవరేజేస్ ఎండీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు

ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఏ1 గా సుధాకర్, ఏ2 కొల్లు రవీంద్, ఏ3 చంద్రబాబు పేర్లను ఏపీ సీఐడీ నమోదు చేసింది. వైసీపీ ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చినప్పటికీ 2023లో రెండు బేవరేజీలు, మూడు డిస్టిలరీలకు లబ్ది చేకూర్చేందుకు మద్యం పాలసీని మార్చారని అప్పటి ఏబీ బేవరేజెస్ ఎండీ ఫిర్యాదు చేశారు. కొన్ని మద్యం తయారీ సంస్థలకు ప్రయోజనం కలిగేలా 2012 ఎక్సైజ్ పాలసీని మార్చారని .. 2015లో కొత్త ఎక్సైజ్ పాలసీ తీసుకు వచ్చిన ప్రభుత్వానికి పన్నులు రాకుండా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సంస్థ ఫిర్యాదు మేరకు ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. అయితే అప్పటి , ఇప్పటికి బేవరేజెస్ ఎండీలు.. ఎలాంటి అవకతవకలు జరగలేదని.. ఆధారాల్లేవని చెప్పినట్లుగా తెలుస్తోంది. ఆధారాలు లేని విషయాన్ని సీఐడీ కోర్టుకు తెలిపింది. దాంతో కోర్టు మూసివేసింది.ఇటీవలే చంద్రబాబుపై గత ప్రభుత్వం పెట్టిన ఫైబర్‌నెట్ కేసును కూడా కోర్టు మూసివేసింది. ఈ కేసులో ఎలాంటి అక్రమాలు జరగలేదని, సంస్థకు ఎటువంటి ఆర్థిక నష్టం వాటిల్లలేదని సీఐడీ దర్యాప్తులో తేలింది. ఈ కేసుకు సంబంధించి ఫైబర్‌నెట్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. మధుసూదన రెడ్డి, ప్రస్తుత ఎండీ గీతాంజలి శర్మ ఏసీబీ కోర్టుకు హాజరయ్యి.. సీఐడీ సమర్పించిన తుది నివేదికతో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నామని, కేసు మూసివేతకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వారు లిఖితపూర్వకంగా, మౌఖికంగా కోర్టుకు తెలిపారు. దాంతో కేసును కోర్టు మూసివేసింది.

## హార్దిక్ రూటే సపరేటు: గ్రౌండ్‌లో సెక్యూరిటీని ఆపి అభిమానికి సెల్ఫీ ఇచ్చిన పాండ్య




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య ఏం చేసినా అతని స్టయిలే వేరు. సహచర ప్లేయర్లకు భిన్నంగా ప్రవర్తిస్తూ తనదైన మార్క్ చూపిస్తాడు. ప్రస్తుతం అలాంటి సంఘటనే ఒకటి జరిగింది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భాగంగా హార్దిక్ చేసిన ఒక పని సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మంగళవారం (డిసెంబర్ 2) హైదరాబాద్ వేదికగా రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో పంజాబ్, బరోడా మధ్య మ్యాచ్ జరిగింది. రెండు జట్లలో స్టార్ ఆటగాళ్లు ఉండడంతో ఈ మ్యాచ్ చూడడానికి ఫ్యాన్స్ ఎక్కువ మంది వచ్చారు. దాదాపు మూడు నెలల తర్వాత టీమిండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య క్రికెట్ లో అడుగుపెట్టాడు. పాండ్య ఆట చూడడానికి అభిమానాలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పాండ్య బౌలింగ్ చేస్తున్నప్పుడు ఒక అభిమాని సెక్యూరిటీని దాటుకొని గ్రౌండ్ లోకి వచ్చాడు. సెక్యూరిటీ అతడిని చూసి వేగంగా గ్రౌండ్ లోకి వచ్చారు. ఆ యువ అభిమానిని గ్రౌండ్ లో నుంచి బయటకు పంపే ప్రయత్నం చేశారు. ఈ దశలో హార్దిక్ పాండ్య తన గొప్పతనాన్ని చాటుకున్నాడు. సెక్యూరిటీని ఆపి మరీ అభిమానికి సెల్ఫీ ఇచ్చి హైలెట్ గా మారాడు. సెల్ఫీ తీసుకున్న తర్వాత ఆ అభిమాని సంతోషంగా గ్రౌండ్ లో నుంచి వెళ్ళిపోయాడు. ఈ మ్యాచ్ లో పాండ్య

బౌలింగ్ లో ఘోరంగా విఫలమయ్యాడు. తన నాలుగు ఓవర్ల కోటాలో 52 పరుగులు సమర్పించుకున్నాడు. సౌతాఫ్రికాతో జరగబోయే టీ20 సిరీస్ ముందు పాండ్య పేలవ ఫామ్ ఆందోళనకు గురి చేస్తోంది. బౌలింగ్ లో విఫలమైన బ్యాటింగ్ లో అదరగొట్టాడు. నాలుగో స్థానంలో బరిలోకి దిగి 42 బంతుల్లోనే 77 పరుగులు చేశాడు. పాండ్య ఇన్నింగ్స్ లో 7 ఫోర్లు, 4 సిక్సర్లున్నాయి. ఈ మ్యాచ్ విషయానికి వస్తే పాండ్య బ్యాటింగ్ లో దుమ్ములేపడంతో బరోడా 223 పరుగుల లక్ష్యాన్ని మరో ఐడి బంతుల్లో ఉండగానే ఛేజ్ చేసి 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

## మహారాష్ట్రపై 14 ఏళ్ళ కుర్రాడు విధ్వంసం.. సెంచరీతో సూర్యవంశీ ఆల్‌టైం రికార్డ్




**హైదరాబాద్ పెన్ పవర్:** వైభవ్ సూర్యవంశీకి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఐపీఎల్ లో 35 బంతుల్లో సెంచరీ చేసి ప్రపంచ క్రికెట్ ను ఆశ్చర్యపరిచిన సూర్యవంశీ.. ఆ తర్వాత కూడా అస్సలు తగ్గేదే లేదంటూ చెలరేగిపోతున్నాడు. ఈ 14 ఏళ్ళ కుర్రాడు టోర్నీ ఏదైనా.. వేదిక ఎక్కడైనా.. ప్రత్యర్థి ఎవరైనా సంబంధం లేకుండా పరుగుల వరద పారిస్తున్నాడు. ఇటీవలే అండర్ -19 రైజింగ్ స్టార్స్ టోర్నీలో ఆసియా కప్‌లో యుఎఇపై 42 బంతుల్లో 144 పరుగులు చేసిన వైభవ్.. ప్రస్తుతం దేశవాళీ క్రికెట్ లో జరుగుతున్న సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో శతకంతో మెరిశాడు.

మంగళవారం (డిసెంబర్ 2) మహారాష్ట్రతో జరిగిన మ్యాచ్ లో 58 బంతుల్లో సెంచరీ చేసి సత్తా చాటాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సెంచరీ చేసిన అత్యంత చిన్న వయస్కుడిగా నిలిచాడు. ఆరంభంలో తమ జట్టు రెండు వికెట్లు కోల్పోవడంతో ఆచితూచి ఆడిన వైభవ్.. ఆ తర్వాత బౌండరీల వర్షం కురిపించాడు. జట్టును ఒంటి చేత్తో ముందుకు తీసుకెళ్లాడు. 58 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న వైభవ్.. ఓవరాల్ గా 61 బంతుల్లో 108 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. సూర్యవంశీ ఇన్నింగ్స్ లో 7 ఫోర్లు, 7 సిక్సర్లున్నాయి. జట్టు స్కోర్ లో 70 శాతం ఈ టీనేజ్ కుర్రాడి రన్స్ ఉండడం విశేషం. ఈ టోర్నీలో తొలి మూడు మ్యాచ్ ల్లో సూర్యవంశీ విఫలమయ్యాడు. వరుసగా మూడు మ్యాచ్ ల్లో 14, 13, 5 పరుగులు చేసి నిరాశపరిచాడు. మహారాష్ట్రపై మాత్రం జూలు విదిల్చాడు. చాలా పరిణితిగా బ్యాటింగ్ చేసి జట్టుకు భారీ స్కోర్ అందించాడు. ఈ మ్యాచ్ లో సెంచరీ చేసినా వైభవ్ తన జట్టును గెలిపించుకోలేకపోయాడు. మొదట బ్యాటింగ్ చేసిన బీహార్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. సూర్యవంశీ మాత్రమే సెంచరీతో రాణించగా.. మిగిలిన వారు విఫలమయ్యారు. లక్ష్య ఛేదనలో మహారాష్ట్ర 19.1 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 182 పరుగులు చేసి గెలిచింది. కెప్టెన్ పృథ్వీ షా 30 బంతుల్లోనే 11 ఫోర్లు, సిక్సర్ తో 66 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.

## సౌతాఫ్రికాతో రెండో వన్డే.. ఒక మార్పుతో టీమిండియా ప్లేయింగ్ 11!



**హైదరాబాద్ పెన్ పవర్:** తొలి వన్డేలో సౌతాఫ్రికాపై గెలిచి ఊపు మీదున్న టీమిండియా రెండో వన్డేకు సిద్ధమవుతోంది. బుధవారం (డిసెంబర్ 3) రాయ్‌పూర్ వేదికగా షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో జరగనున్న మ్యాచ్ లో గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. జట్టు పటిష్టంగా ఉండడం.. సొంతగడ్డపై ఆడుతుండడంతో రెండో వన్డేలో టీమిండియా హాట్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతోంది. మూడు వన్డేల సిరీస్ లో భాగంగా తొలి వన్డేలో ఇండియా గెలిచి సిరీస్ లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. రెండో వన్డేలోనూ గెలిచి సిరీస్ కైవసం చేసుకోవాలని రాహుల్ సేన భావిస్తుంటే.. మరోవైపు సఫారీలు ఈ మ్యాచ్ లో భారత్ కు షాక్ ఇచ్చే ఆలోచనలో ఉన్నారు. ఈ మ్యాచ్ లో టీమిండియా ప్లేయింగ్ 11 విషయానికి వస్తే ఓపెనర్లుగా యశస్వి జైశ్వాల్ తో పాటు రోహిత్ శర్మ ఇన్నింగ్స్ ను ఆరంభించనున్నారు. తొలి వన్డేలో జైశ్వాల్ విఫలమైనా అతనికి మరో అవకాశం లభించనుంది. మూడో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి కోహ్లీ సిద్ధంగా ఉన్నాడు. నాలుగో స్థానంలో గైక్వాడ్ బ్యాటింగ్ చేస్తాడా.. లేకపోతే అతని స్థానంలో పంత్ లేదా తిలక్ వర్మలో ఎవరైనా జట్టులోకి వస్తారేమో చూడాలి. గైక్వాడ్ కు నాలుగో స్థానంలో మరో ఛాన్స్ దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఐదో స్థానంలో వాషింగ్ టన్ సుందర్ పై వేటు పడొచ్చు.జట్టులో కుల్దీప్ యాదవ్, జడేజా రూపంలో స్పిన్నర్లు ఉండడంతో సుందర్ స్థానంలో ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ నితీష్ కుమార్ కు ఛాన్స్ దక్కొచ్చు. ఆస్ట్రేలియాతో తొలి వన్డే ఆడిన తర్వాత నితీష్ గాయంతో జట్టుకు దూరమయ్యాడు. ప్రస్తుతం ఫిట్ గా ఉండడంతో సుందర్ స్థానంలో ఛాన్స్ ఇచ్చే ఆలోచనలో జట్టు యాజమాన్యం ఉన్నట్టు సమాచారం. ఒకవేళ సుందర్ ను జట్టులో ఉంచితే నితీష్ కోసం ప్రసిద్ కృష్ణపై వేటు పడే అవకాశాలున్నాయి. తొలి వన్డేలో ప్రసిద్ బౌలింగ్ లో పెద్దగా రాణించలేదు. ఆరో స్థానంలో కెప్టెన్ కేఎల్ రాహుల్ బ్యాటింగ్ చేస్తాడు. ఏడో స్థానంలో జడేజా.. 8 వ స్థానంలో హర్షిత్ రానా బరిలోకి దిగుతారు. స్పెషలిస్ట్ స్పిన్నర్ గా కుల్దీప్ యాదవ్ ఎలాగో జట్టులో ఉంటాడు. ఫాస్ట్ బౌలర్ గా అర్షదీప్ సింగ్ జట్టులో కొనసాగనున్నాడు. ప్లేయింగ్ 11లో నితీష్ కునార్ రెడ్డిని తీసుకొస్తే సుందర్ లేదా ప్రసిద్ లలో ఒకరిపై వేటు పడడం ఖాయం. ఒకవేళ గెలిచిన జట్టులో మార్పులు చేయకుంటే మాత్రమే తొలి వన్డేలో ఆడిన జట్టునే చూడొచ్చు.

**సౌతాఫ్రికాతో రెండో వన్డేకు టీమిండియా ప్లేయింగ్ 11 (అంచనా):** రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్, నితీష్ కుమార్ రెడ్డి, కేఎల్ రాహుల్ (కెప్టెన్), రవీంద్ర జడేజా, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, అర్ష దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ

# వాళ్లిద్దరు క్యాట్ కోసం సీరియస్ ప్రయత్నాలా?

విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇదీ పక్కా గురూజీ మార్క్ ఎంటర్ టైనర్. వెంకటేష్ ఇమేజ్ ను దృష్టిలో పెట్టుకుని రాసుకున్న కథ. సినిమాలో వెంకీ పాత్ర పేరు వెంకటరమణ అంటూ ఇప్పటికే ప్రచారంలో ఉంది. అదే నిజమైతే వెంకటరమణ పాత్రలో హాస్యం పతాక స్థాయిలోనే ఉంటుంది. ఇందులో హీరోయిన్ గా కన్నడ నటి శ్రీనిధి శెట్టిని ఎంపిక చేసారు. ఇంకా వెంకటేష్ షూట్ లో జాయిన్ కాలేదు. చిరంజీవి హీరోగా నటిస్తోన్న %-%మనశంకర వరప్రసాద్ గారు%-% లో వెంకీ ఓ కీలక పాత్ర పోషించడంతో? ఆ సినిమా షూటింగ్ లోబిజీగా ఉన్నారు.

**మల్లీశ్వరితో సక్సెస్ ఫుల్ కాంబినేషన్:**

ఆ షూట్ ముగిసిన అనంతరం త్రివిక్రమ్ సినిమా షూట్ లో పాల్గొంటారు. ఈనేపథ్యంలో తాజాగా మరో ఇంట్రెస్టింగ్ అప్ డేట్ అందుతోంది. ఈ సినిమాలో బాలీవుడ్ నటి కత్రినా కైఫ్ ను కూడా భాగం చేయాలని గురూజీ ప్లాన్ చేస్తున్నాడుట. వెంకటేష్-కత్రినా కాంబినేషన్ తెరపై కనిపిస్తే బాగుంటుందని త్రివిక్రమ్ సీరియస్ గానే ఉన్నట్లు లీకులదుతున్నాయి. అందుకు కారణం లేకపోలేదు. వెంకటేష్ హీరోగా నటించిన %-%మల్లీశ్వరి%-% తోనే కత్రినా కైఫ్ హీరోయిన్ గా టాలీవుడ్ కి పరిచయమైంది. నటిగా ఆమె ప్రయాణం మొదలైంది ఈ చిత్రంతోనే.



**పాపులర్ అయిన నటి కావడంతోనే:**

ఆ సినిమాలో ఇద్దరి కాంబినేషన్ లో వచ్చిన సన్నివేశాలు ఎంత గొప్పగా పండాయో తెలిసిందే. రెండు పాత్రలు పర్ఫెక్ట్ టైమింగ్ తో ఆకట్టుకుంటాయి. ఆ సినిమాకు డైలాగులు రాసింది గురూజీనే. ఈ నేపథ్యంలో తాజా సినిమాలో క్యాట్ తో ఓ రోల్ చేయిస్తే బాగుంటుందని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆమె ఒప్పుకుంటే మార్కెట్ పరంగానూ కలిసొస్తుంది. ఇండియాలో ఇప్పుడామె ఫేమస్ హీరోయిన్. ఆమెకంటూ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఉంది. బాలీవుడ్ లో బాగా పాపులర్ అయిన నటి. ఆమె బ్రాండ్ తో సినిమాను ఆడించగల సత్తా ఉన్న నటి.

**గెస్ట్ రోల్ ఆఫర్ చేస్తున్నారా?**

ఇవన్నీ విశ్లేషించే గురూజీ కీలక పాత్ర కుదరని పక్షంలో కనీసం గెస్ట్ రోల్ కైనా ఒప్పించాలని ప్లాన్ చేస్తున్నారుట. మరి ఈ ప్లాన్ వర్కౌట్ అవుతుందా? లేదా? అన్నది చూడాలి. వాస్తవానికి - మల్లీశ్వరి - తర్వాత చాలా మంది దర్శక, నిర్మాతలు తెలుగు సినిమా ఆఫర్లు కల్పించారు. కానీ కత్రినా కైఫ్ బాలీవుడ్ పై దృష్టి పెట్టి తెలుగు సినిమాను లైట్ తీసుకుంది. కానీ తెలుగు సినిమా పాన్ ఇండియాని ఎల్తోన్న నేపథ్యంలో అక్కడ నటులంతా ఇటువైపు చూస్తున్నారు. మరి జాబితాలో క్యాట్ ఉందా? లేదా? అన్నది ఈ సన్నివేశంతో తేలిపోతుంది.




Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965